VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

4 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 203

విశాలాంధ్ర

సంపుటి 11 | విజయవాడ • 26 మార్చి 1962 • సోమవారం | సంచిక 348

'విశాలాంధ్ర' పత్రిక

చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ...	28 00 ...	30 00
ఆరు మాసాలు ...	14 00 ...	15 00
మూడు మాసాలు ...	7 00 ...	7.75
ఒక మాసం ...	2.40 ...	2.60

ఆంధ్రప్రదేశ్‌లో అనేక రంగాలలో అభివృద్ధి స్థాయి తరుగుదల

రాష్ట్రం ఎదుర్కొంటున్న కీష్ట ఆర్థిక పరిస్థితిపై శాసనసభలో శ్రీ నాగిరెడ్డి హెచ్చరిక

మంచి అభివృద్ధి పథకాలు రూపొందిస్తే ప్రతిపక్షం సహకరిస్తుందని హామీ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, మార్చి 24

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కష్టమైన ఆర్థికపరిస్థితి నెదుర్కొంటున్నదని, వ్యవసాయోత్పత్తితో సహా అనేక రంగాల్లో అభివృద్ధి స్థాయి పడిపోతున్నదని, ఈ పరిస్థితిని ప్రభుత్వం అదుపులో పెట్టి క్లిష్టదశను దాటి బయటపడేందుకు ధైర్యంతోకూడిన ఖచ్చితమైన విధానాన్ని రూపొందించవలసిందిగా ప్రదేశ్ శాసనసభా ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు నేడు కోరారు.

ఇందుకై ప్రభుత్వమేదైనా ఇబ్బందుల నెదుర్కొనవలసివస్తే ఇబ్బందులనుండి బయటపడేందుకు ప్రతిపక్షం సహకరించుతుందనికూడా శ్రీ నాగిరెడ్డి హామీ ఇచ్చారు.

గవర్నరు ప్రసంగంపై ప్రతిపాదించిన అభినందన తీర్మానంపై ప్రసంగించుతూ శ్రీ నాగిరెడ్డిగారు ఇలా అన్నారు:

"రాష్ట్రాన్ని అభివృద్ధిపరచడంలో అందరూ తమ తమ భావాలను నిర్వహించాలని సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రాభివృద్ధి జరగాలన్న ఉద్దేశంతోనే ప్రతిపక్షం తన విమర్శలను, వ్యాఖ్యలను చేస్తుంటుంది. ప్రభుత్వపక్ష సభ్యులు కూడా ఈ ఉద్దేశ్యంతోనే మా వ్యాఖ్యలు, విమర్శలు తీసుకోగలరని నేను ఆశిస్తున్నాను."

ఎన్నికల్లో విచ్చలవిడిగా ధనం వినియోగం

ఎన్నికల వివరాలను ప్రస్తావించి శ్రీ నాగిరెడ్డిగారిలా అన్నారు.

"1952 నుండి మనం అనేక ఎన్నికల్లో పాల్గొన్నాము. కాని ఈ ఎన్నికల్లో వెచ్చించినంతధనం ఎన్నడైనా చివరకి 1955 ఎన్నికల్లోనైనా ఖర్చు పెట్టామా? 1955 లో జరిగినంత రాజకీయ ప్రచారం ఈ ఎన్నికల్లో జరిగిందా? ఈ ఎన్నికల్లో పాలక పార్టీ పెద్ద ఎత్తున డబ్బు సారా, హింసా కృత్యాలను ప్రయోగించిందని విమర్శిస్తున్నాము కాని 1955 లో ఇంత ఎత్తున ఈ పనులకు ప్రభుత్వం ఒడిగట్టిందని మేము విమర్శించలేదు. కాని ఇప్పుడు మేము పాలక పక్ష పార్టీ అనవలసి వచ్చింది. ఎందువల్ల? ఈ ఎన్నికల్లో రాజకీయ ప్రచారం చేసింది మా పార్టీ ఒక్కటే ఉదాహరణకు మా నియోజకవర్గమే (అనంతపురం జిల్లా, పుట్టూరు) తీసుకొందాం. నియోజకవర్గం మొత్తంమీద కమ్యూనిస్టుపార్టీ 62 సభలు పెట్టింది కాని కాంగ్రెసు ఏర్పాటుచేసిన సభలు ఎన్నికలకుముందొక్కరోజులముందు శ్రీ సంజీవరెడ్డి ఉపన్యసించిన్నట్టివి మాత్రమే. అంతకు మించి కాంగ్రెసు సభలేమీ ఏర్పాటు చెయలేదు. ఈ పరిస్థితి ఎందుకొచ్చిందో తమను తాము ప్రశ్నించుకోవలసిందిగా ప్రభుత్వ పక్షానికి మనవిచేస్తున్నాను.

ప్రభుత్వ కర్తవ్యమేమిటి?

ఎన్నికల్లో ప్రభుత్వ కర్తవ్యమేమిటి? మన ప్రజాస్వామ్య ప్రకారం ప్రభుత్వం రాజీనామా యివ్వడం, అందువల్ల ఎన్నికలు స్వేచ్ఛాయుతంగానూ, సక్రమంగానూ జరిగేట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే ఉన్నది. ఎన్నికలలో పక్షపాతం తాపున తోడ్పడ్డం కలిగిందుకోసడంగాని ప్రచారం చేసిపెట్టడంగాని కూడదు. కాని వాస్తవంగా జరిగిందేమిటి? ఎన్నికలకు కొద్దిరోజులు ముందు జరిపిన కంకుసాపన లెక్కలో ప్రభుత్వం తెలియజేసుంటారు 1961 62 సంవత్సరం బడ్జెటులో ధనం కేటాయించినటువంటి ఎన్నో పథకాలకు ప్రారంభోత్సవాలు జరిగాయో ప్రభుత్వం తెలియజేసుందా? ఎంతమంది ఉద్యోగులను ఈ ఎన్నికలముందు బదిలీ చేశారో, ఎంతమంది ఆఫీసర్లను నియమించారో కూడా తెలియపరుస్తారా? ఎన్నికల వాగ్దానాలెన్నో చివరిస్తారా? బడ్జెటులో డబ్బు కాంక్షన్ కాని పుస్తకాలు కాలువకు ఎన్నికల ముందు కంకుస్థాపన చేసిన మాట నిజం కాదా? ఇది ప్రభుత్వాధికారాన్ని దుర్వినియోగం చేయడం కాదా? ఓటర్లపై ప్రభావం కలిగించే చర్య కాదా ఇది? ఏదో దురుద్దేశంతో చేస్తున్నానని మీరు భావించవద్దని కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేస్తున్నాను. కాని ఈ రకంగా ప్రజాస్వామ్యాన్ని నిర్మించగలమేమో పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

మన పొరుగుదేశాల్లో ప్రజాస్వామ్యము విచ్ఛిన్నం చేయబడుతున్న సమయమిది. అలాంటి పరిస్థితిలో మనం ప్రజాస్వామ్య సంరక్షణకై ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవలసి వస్తుంది లేదా అని అడుగుతున్నాను.

ఈ ఎన్నికల్లో భూస్వామ్యశక్తులు తలలెత్తాయని, వాటివల్ల దేశప్రజాస్వామ్యానికి ప్రమాదమున్నదనీ ప్రధాని నెహ్రూ అన్నారు అయితే ఈ రాష్ట్రంలో భూస్వామ్యశక్తులలేవా? వాటి ఎన్నికల్లో తమ ప్రభావాన్ని

(మిగతా 4 వ పేజీలో)



ఘనా ఆర్థిక విధానంలో కలపకు ధాలా ప్రముఖ స్థానంవుంది గొల్లు కొన్నలో తకొరాడి ఓడరేవులో ఎగుమతికై సిద్ధంగా వున్న కలపను ఈ ఫోటోలో చూడవచ్చును.

ఆల్జీరియాలో హింసాకాండ

13 గురి మరణం

ఆల్జీర్స్, మార్చి 25

నిన్న ఆల్జీరియాలో పోలీసుల కత్తిపోటుకు, తుపాకీ, బాంబు ప్రేలుళ్ళకు 13 గురు చనిపోయారు. ఇందులో తొమ్మిదిమంది ముస్లిములు. మొత్తం 20 మంది గాయపడ్డారు.

"ఆల్విన్ మెటల్ వర్క్సు ప్రైవేటు రంగానికివ్వము"

గవర్నరుప్రసంగంపై చర్చకు జవాబిస్తూ శాసన మండలిప్రతిపక్షనాయకునికి ముఖ్యమంత్రి హామీ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 24

ప్రస్తుత బిర్లాకంపెనీకి ఎక్కువ వాటాఉన్న ఆల్విన్ మెటల్ వర్క్సును ప్రైవేటు మేనేజర్లకు అమ్మివేయడం జరగదని ప్రతిపక్షనాయకుడు శ్రీ మగ్దుం మొహిద్దీన్‌కు ప్రదేశ్ శాసనమండలిలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు హామీ యిచ్చారు.

గవర్నరు ప్రసంగంపై జరిగిన చర్చకు జవాబిస్తూ శ్రీ సంజీవరెడ్డి పై విషయాన్ని తెలియజేశారు.

ఆల్విన్ మెటల్ వర్క్సులో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రస్తుతం 49 శాతం మేరకు వాటాలున్నాయి. ప్రైవేటు రంగం చేతుల్లోకిపోయే ప్రమాదమున్నదనే వదంతులవ్యాపించిఉన్నాయని శ్రీ మగ్దుం మొహిద్దీన్ గవర్నర్ ప్రసంగముపై చర్చ సందర్భంలో తన ఆందోళనను వెలిబుచ్చారు.

హైదరాబాదు నగరానికి ప్రత్యేక ధర్మల్ సేమన్‌ను ఏర్పాటుచేయాలన్న ప్రతిపక్ష నాయకుని సూచనను ప్రభుత్వం పరిశీలించవలసి ఉందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

రాష్ట్రంలోవివిధ ప్రాంతాల్లోధర్మల్ స్టేషన్లు నిర్మించబడుతున్నాయంటూ, త్వరలో మళ్ళీ 10 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిఉత్పత్తిచేసేతప్పుగాష్ట్రంలో వ్యవసాయం, పరిశ్రమలు దెబ్బతింటాయని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ అల్లూరిపై విసురు

కృష్ణా, గోదావరి నదుల తగాదాను ప్రస్తావించి మాజీ ముఖ్యమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుపైన పరోక్షంగా శ్రీ సంజీవరెడ్డి ఒక విసురు విసురుతూ ఇలా అన్నారు.

—"1951 ఒప్పందాన్ని మధ్యవర్తి తీర్పుకు పంపాలని నేనొక ప్రస్తావ నుచేశాను. ఆ ప్రస్తావ నుచేసేదైనా సహాయం ఆంధ్రప్రదేశ్‌కు చేయాలిగితే చేయాలిగాని లేకపోతే కనీసం ఊరికైనా ఉండమని నన్ను అన్నారు. కాగా, కోపం వెళ్ళగక్కినందువల్ల ప్రయోజనం కలుగలేదు. ఆ సమస్య అవిభక్తగా పరిష్కారం కాలేదు. ఎందుకంటే ఆకేళాలవల్ల పని అవదు. మనం కార్యకూయులంకావాలి. మనకు కావలసిన పనులు సాధించుకోవాలి. ఈ విషయంలో నేనేమి చెప్పగలిగిందీ తే.

ఎన్నికల కేసులు

ఎన్నికల్లో పెట్టిన కేసులన్నీ ఉపసంహరించబడతాయి. అయితే హింసాత్మక కార్యక్రమాల్లో దిగిన సందర్భంలో పెట్టిన కేసులుమాత్రం ఉపసంహరించబడవు.

పంచాయతీ సమితుల, జిల్లాపరిషత్తుల వల్ల కలిగింది నియంతల కేంద్రీకరణమాత్రమేనని ఒక సభ్యుడు విమర్శించారు.

రాష్ట్రానికి, దేశానికి మొత్తంమీద ఒకే ఒక గ్రామం తప్పుండకూడదంటే ఒక్కొక్క గ్రామానికి నియంత ఉండడమే మేలు అవిధంగా పంచాయతీలను వర్ణించడం తప్పు."

రాయలసీమ కరువు

రాయలసీమ కరువుపరిస్థితి గురించి ప్రస్తావించి శ్రీ సంజీవరెడ్డి ఇలా అన్నారు.

"కరువును శాశ్వతంగా నివారించడానికి విద్యుచ్ఛక్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు సాగించడమే మార్గం. అయితే

(మిగతా 2 వ పేజీలో)

ప్రజాస్వామ్యాన్ని ధనికస్వామ్యంగా దిగజార్చే ఎన్నికల అక్రమాలు

పాలకపార్టీ చర్యలపై శాసనమండలిలో ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ కొల్లా వెంకయ్యగారి నిశిత విమర్శ

[విశాలాంధ్ర విలేకరి]

హైద్రాబాద్, మార్చి 24

ఈసారి ఎన్నికలలో ప్రదర్శితమైన ప్రమాదకర ధోరణులను సకాలంలో అరికటకపోతే మన ప్రజాస్వామ్యానికే ముప్పు కలుగుతుందని నేడు శాసనమండలిలో ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ కొల్లా వెంకయ్యగారు హెచ్చరించారు

మంత్రుల నియోజకవర్గాలలో లక్షల రూపాయిలు కుమ్మరించి ఓట్లు సంపాదించారనీ, ఇంత విచ్చలవిడిగా వ్యవహరించినందువల్ల ప్రజాస్వామ్యం ధనిక స్వామ్యంగా దిగజారి ఆ ప్రజాస్వామ్యంలో సాధారణ ప్రజల విశ్వాసం సడలిపోయే ప్రమాదమున్నదన్నారు

శాసనమండలిలో గవర్నరు ప్రసంగానికి అభినందన తెలిపే తీర్మానంపై జరిగిన చర్చను ముగిస్తూ శ్రీ వెంకయ్యగారు ప్రసంగించారు.

ఇంకా ఇలా చెప్పారు:

"సారా విపరీతంగా వాడబడింది. అందులు వీరంతా ఓటరును విజ్ఞానవంతుని చేయడంకంటే అందినికి విచక్షణాజ్ఞానంలోపించేస్థితి దానిమీద ఆధారపడుతున్నారా అనిపిస్తున్నది

"ఇటువిధంగా ప్రభుత్వాధికారులు, పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులవంటి స్థానిక సంస్థలద్వారా ఆ కేంద్రకాల ఒత్తిడులు తెస్తారు ఓటరుకున్న దే స్వాతంత్ర్యాన్ని పరిపరి పరినాడు అన్న అనేక నిస్పంధాలకు గురిచేశారు

కాంగ్రెస్ దౌర్జన్యాలు

"ఓటరుయొక్క స్వాతంత్ర్యాన్ని హరించడానికి ఉపయోగించిన పద్ధతులో హింసాకృత్యాలు, గూండాగిరీ కూడ వున్నాయి ఈ గూండాదర్యలు ఏకోన్ముఖచితంగా, ఏదో నియోజకవర్గంలో జరిగినవి కావు; నల్లగొండ, వరంగల్లు, తదితర జిల్లాలలో మొత్తంగా నే సాగాయి

"హుజూరునగర్ తాలూకా పెరిదండ గ్రామంలో కాంగ్రెసు వలంటీర్లు వరుసగా రెండురోజులపాటు కమ్యూనిస్టు కార్యకర్తల ఇండ్లపై దాడులుచేసి భీతావహాన్ని సృష్టించారు. చింతగుంటలో పోలింగు ఏజంటు నే బూతులోనికి పోనివ్వలేదు పోలింగ్ ఏజంటుగా పంపినమనిషిని కాళ్ళూచేతులూ కట్టివేసి దాచివేశారు.

"ఇక దీనిపై అనియోగ వర్గ అభ్యర్థి పోలీసులకు ఫిర్యాదు చేస్తే అయన కూడా అక్కడ వుండడం క్షేమం కాదనీ, అందుచేత వెళ్ళిపోవాలనీ జవాబిచ్చారు. దీనంతటినిబట్టి మన ప్రజాస్వామ్యం పరిస్థితి ఏమైనదో

(మిగతా 3 వ పేజీలో)

ఈ ఏడు రష్యాచే 2½ కోట్ల పౌనుల పుగాకు కొనుగోలు

గుంటూరు, మార్చి 24

భారతదేశంలో ఉత్పత్తి అయ్యే అన్ని గ్రేడుకు చెందిన రెండు సంవత్సరకోటి పౌనుల పుగాకును రష్యా ఈ సంవత్సరం ఖరీదు చేస్తుందని, వచ్చేసంవత్సరాలలో ఇంకా ఎక్కువ పుగాకును ఖరీదు చేస్తుందని రష్యా వ్యాపార ప్రతినిధి గ్రుజ్జేవ్ టిలీ నేడిక్కడ ఇండియన్ టుబాకో అసోసియేషన్ సమావేశంలో వెల్లడించారు.

సీనియర్ రీజనల్ మార్కెటింగు ఆఫీసర్ శ్రీ ఆర్. వి. యస్. రావు మాట్లాడుతూ, ప్రపంచ పుగాకు ఉత్పత్తిలో భారతదేశం మూడవస్థానం ఆక్రమిస్తుందని తెలిపారు రష్యా కొనవలసిన పుగాకును గ్రేడ్ చేయడం, ఆగ్ మార్కు చేయడం, సరుకును ఓడలకు ఎత్తడంలో తన శాఖ అన్నివిధాలా శ్రద్ధ తీసుకొంటుందని వ్యాపారులకు ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. నరసింహారావు ప్రసంగిస్తూ, భారత పుగాకు మార్కెట్టులోకి రష్యా ప్రవేశించడం పుగాకు వ్యాపారులకు, రైతులకు చాలా శుభసూచకమన్నారు పుగాకు ఉత్పత్తి అయ్యేకోట రష్యన్లు సగటు వ్యాపారానికి పూనుకోవడం కూడ చాలా శుభసూచకమని చెప్పారు

కొత్తగూడెం బొగ్గుగనులను కేంద్రానికిచ్చే విషయంలో పునఃపరిశీలన: శ్రీ సంజీవరెడ్డి

పత్రికా గోష్ఠి

[విశాలాంధ్ర విలేకరి]

హైద్రాబాద్ మార్చి 25

బొగ్గుగనులను కేంద్రానికి యివ్వాలన్న నిర్ణయంతుది నిర్ణయం కానిపక్షంలో, సంతకాలు అంకా జరగనిపక్షంలో ఈ ప్రతిపాదనను తమ మంత్రివర్గం పునరాలోచిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు.

ఈ గనుల అభివృద్ధికి ఎప్పుడు యివ్వవలసిందిగా కోరితే, గనులలో అత్యధిక సంఖ్య వాటాలు తమకు యివ్వవలసిందిగా కేంద్రప్రభుత్వం డిమాండు చేసింది. సంజీవయ్య మంత్రివర్గం దీనికి ఆంగీకరించింది.

శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షుడు కావడానికి ముందు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్రప్రభుత్వం ఇదేవిధంగా ఒత్తిడి చేసింది. కాని అప్పుడు శ్రీ సంజీవరెడ్డిఅతికష్టంకూడా దేయడంలో కృతకృత్యులయ్యారు

ఆయుంతి ఓడలు కంపెనీకి రు 20 కోట్లు అప్పుయివ్వ కోరిన కేంద్ర ప్రభుత్వం, సింగరేణివంటి లాభాలు సంపాదించుతున్న బొగ్గుగనికి అందులోనూ రాష్ట్రప్రభుత్వ యాజమాన్యాన ఉన్న గనికి కొన్ని కోటు అప్పు యివ్వడం ఎంత మాత్రం సాధ్యంకాదు అని శ్రీ సంజీవరెడ్డివ్యాఖ్యానించారుఢిల్లీలో ఉండే కేంద్ర ప్రభుత్వం ఇక్కడ ఉన్న రాష్ట్ర ప్రభుత్వంకంటే సింగరేణి గనులను ఏవిధంగా బాగా నడుపుతుందో అర్థంకావడంలేదని అన్నారు. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వాన్ని కాసన సభ కదలియకుండా ఉంటుంది కూడా నని అన్నారు.

సెక్రటేరియట్‌ను మార్చే ఉద్దేశ్యంలేదు

సంజీవయ్య మంత్రివర్గం తీసిన మరో నిర్ణయంకూడా మారిపోవచ్చునని శ్రీ సంజీవరెడ్డి సూచనప్రాయంగా చెప్పారు ప్రస్తుతం సెక్రటేరియట్‌ను పట్టణానికి దూరంగా ఉన్న బోలారం ప్రాంతానికి మార్చాలని, సంజీవయ్య మంత్రివర్గం నిర్ణయించింది ఇది అంత అత్యవసర విషయం కాదని నా అభిప్రాయం. దీనికంత ప్రాధాన్యతను ఇవ్వడంలేదు

ఒకవిలేకరి: అయితే అక్కడ అప్పుడే రోడ్లు వేస్తున్నారు, కేలనిడును చేసున్నారు కదా!

శ్రీ సంజీవరెడ్డి: జరగనివ్వండి. అంతమాత్రాన సెక్రటేరియట్ మార్చాలని ఎక్కడుంది? ఈ విషయంలో అతి హడావుడిగా నిర్ణయం చేయనవసరంలేదు.

కొచ్చిన్‌లో రెండవ నౌకానిర్మాణ కేంద్రాన్ని వీలైనంత త్వరలో పూర్తి చేస్తామని లోక్ సభలో గవాణాశాఖ ఉపమంత్రి శ్రీ రాజబహదూర్ చెప్పారు.

క్యూబా, ఆల్జీరియా విజయాలు

చైనా విదేశాంగమంత్రి, మార్షల్ చెన్‌యీ ప్రశంస

పారిస్, మార్చి 24

క్యూబా, ఆల్జీరియా విజయాలు ప్రపంచ ప్రాధాన్యతల సంఘటనలని, ప్రపంచ వ్యవహారాలపై వాటిప్రభావం అధికంగా ఉంటుందని నేడు చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్‌యీ అన్నట్లు సమాచారం వార్తాసంస్థ తెలిపింది

కైరోలోఆఫ్రికా-ఆసియాసంయుక్త సమావేశంలో పాల్గొన్న తర్వాత చెన్‌యీ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ ఆల్జీరియా సమస్యలకు స్వాతంత్ర్యం చెబుకూ మార్షల్ చెన్ యీ పై విధంగా అన్నారు.

జాతీయ విముక్తికోసం ఆఫ్రికా ప్రజలు జరుపుతున్న పోరాటానికి ఆల్జీరియా ప్రజలు ఒక నూతన ఆదర్శాన్ని స్పష్టంచారని మార్షల్ చెన్‌యీ చెప్పారు. 'సంప్రతింపులతో సాయుధ పోరాటాన్ని మేళవింపజేయడం ఒక పోరాట పద్ధతి అని ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వమూ, ప్రజలూ సరిగా నే గ్రహించారు. ఈ అనుభవం ముఖ్యమైనది సంప్రతింపులను గూర్చి భ్రమలు పెట్టుకొని, ప్రమత్తులై ఉండేవారికి ఇది ఒక గుణపాఠం నేర్పాలదు" అన్నారు

వ్యభిచారగృహాలపై దాడి

ఏడుగురికి జైలుశిక్ష; 34 గురికి జరిమానాలు

విజయవాడ, మార్చి 24

విజయవాడపట్టణంలో ప్రత్యేకరీతిగా తయారైన వ్యభిచార గృహాలపై స్థానిక పోలీసులు దాడి జరిపి పెరుపొందిన ఏడుగురు తాయిదులను అరెస్టుచేశారు. వీరిని మిస్టర్ స్థానిక ఫస్ట్‌క్లాస్ బెంచి మేజిస్ట్రేటు విచారించి పదిహేను రోజుల పాటు కారాగార శిక్ష విధించారు వీరితోపాటు 34 మంది వ్యభిచారిణులను కూడా అరెస్టు చేశారు వీరికి మేజిస్ట్రేటు జరిమానాలుమాత్రమే విధించారు

కొత్తగూడెం కాల్పులు:

ఘర్షణలను రెచ్చగొట్టడంలో గనుల మేనేజిమెంటుబాధ్యత

సింగరేణి గని కార్మిక సంఘ కార్యదర్శి ప్రకటన

బెల్లంపల్లి, మార్చి 24

"కొత్తగూడెంగనుల మేనేజిమెంటూ పోలీసులూ కార్మికుల మధ్య ఉద్రిక్తత పెరగడానికి దోహదం చేయడమే కాక పరోక్షంగా ఈ ఉద్రిక్తతను పెంచారు" అని సింగరేణి గనుల కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ కొమరయ్య నేడు ఒక ప్రకటన చేశారు.

"కార్మికోద్యమాన్ని అణచివేయడానికే వారు ఈ విధంగా చేశారు, చివరకు కాల్పులు కూడా జరిపించారు. ఈ కాల్పుల పట్ల తీవ్రంగా నిరసన తెలుపుతున్నాము. ప్రభుత్వమూ, కంపెనీ ఈ విషయంలో అవలంబించే వైఖరి సిగ్గుచేటైనది.

ఈ వెకిరిపట్ల మా తీవ్ర అసమ్మతిని తెలియజేస్తున్నాము. కాల్పుల్లో, కొట్లాటలలో మరణించిన వారికుటుంబాలకు మా సానుభూతి తెలియజేస్తున్నాము

ఈనెల 29 న రాజ్యసభ ఎన్నికలు

28 కే హైదరాబాదు రావాలని సభ్యులకు సి ఐ. డి. ఎల్. ఎఫ్. విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 25

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు - ఇండిపెండెంటు - ప్రజాతంత్ర శాసనసభ్యుల సంఘటన కార్యదర్శి శ్రీ కె. ఎల్. నరసింహారావుగారు దిగువ ప్రకటన చేస్తున్నారు.

"రాజ్యసభ ఎన్నికలు ఈనెల 29 న జరుగుతాయనే విషయం సంఘటన సభ్యులందరికీ తెలిసిందే

సభ్యులంతా 28 వ తేదీని ఉదయానికే హైదరాబాదు చేరవలెనని కమ్యూనిస్టు - ఇండిపెండెంటు - ప్రజాతంత్ర శాసన సభ్యుల సంఘటన నిర్ణయం చేసింది

ఈ నిర్ణయం ప్రకారం సభ్యులంతా హైదరాబాదు చేరుకొనిరాగ విషయం సంఘటన కార్యాలయానికి ఫోను ద్వారా గాని, వ్యక్తిగతంగా గాని తెలియచేయవలసిందిగా కోరుతున్నాను"

ఏజన్సీ ప్రాంతంలో అధికార్ల బీభత్సాలు

ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు చేయలేదని కోయ ప్రజలపై దౌర్జన్యాలు చేస్తున్నారని అసెంబ్లీలో శ్రీ తహసీల్ విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 24

కాంగ్రెసు ఓటు వేయలేదన్న కారణాన భద్రాచలం ఏజన్సీ ప్రాంత కోయ ప్రజలపైన అటవీశాఖాధికారు భీభత్సాలు చేస్తున్నారని రాష్ట్ర శాసనసభలో శ్రీ మహమ్మద్ తహసిల్ (కమ్యూనిస్టు-ఇండిపెండెంటు-ప్రజాతంత్ర) గారు నేడు తెలియజేశారు.

శ్రీ మహమ్మద్ తహసీల్

ఇవర్నరు ప్రసంగంపై ఆఖరురోజు జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ మహమ్మద్ తహసీల్ ఇలా అన్నారు:

"ఏజన్సీ ప్రాంతాల్లో అటవీశాఖాధికార్లు కాంగ్రెసు తరఫున ఎన్నికల్లో పాల్గొన్నారు వారికితోడు పోలీసులు పాక్షిక వైఖరి నవలంబించారు.

భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలో జమీందారీ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసులేదు. కాంగ్రెసుకు ఓటు వేయని ప్రజలను నూకూరు, చర్ల, ఆరు పాక జమీందార్లు నానా ఇబ్బందులు పెడుతున్నారు. కాంగ్రెసుకు ఓటు వేయకపోతే గ్రామాలనుండి ప్రజలను బయటికి గెంటి వేస్తామని భూస్వాములు బెదిరించారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజల ప్రభుత్వమనీ, పోలీసుల ప్రభుత్వమనీ అనాలా లేక జమీందార్ల ప్రభుత్వమని పిలవాలా?

స్వాతంత్ర్య మొచ్చి 14 సంవత్సరాలు గడచినా రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఇంకా జమీందార్లు, విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు జమీందారీలను రద్దు చేయడానికిబదులు వారిని ప్రభుత్వం బలపరుస్తున్నది. అందుల్ల ఇది జమీందారీ ప్రభుత్వమే నని దానికి నేను వెనుకాడడం లేదు.

అటవీశాఖాధికార్ల జోక్యం

ఎన్నికలలో అటవీశాఖాధికారులు విచ్చలవిడిగా జోక్యం కలిగించుకొన్నారు ఓటర్లపై ఒత్తిడి తెచ్చి బలవంతపెట్టారు. ఫారెస్టు డిపార్టుమెంటుకు చెందిన ఒక అధికారి శ్రీ ప్రభాకరరావు వెంకటాపురం ప్రాంతంలో కాంగ్రెసు తరఫున బహిరంగంగా ప్రచారంచేశారు. కాంగ్రెస ఎన్నికల ప్రచారం డిపార్టుమెంటు అధికార్లు పోటీలో పెటుకొని చేశారు. అందుకు బలమైన కారణాలే ఉన్నాయి. ఆ అధికారు నిత్యమూ చేసే పనికి విరుద్ధ చర్యలు ఇన్నిన్ని కాదు. అవి నీతి, అక్రమ పక్షపాతం వారిలో మూర్రీవించి పోయాయి. వ్యవసాయానికి మంచిసీజనువుంటే తక్కాలంలో కూడ అధికారు ప్రజలచేత వెట్టిచాకిరీ చేయించుకొంటారు. అక్కడి కొండజాతి ప్రజల వ్యవసాయ కార్యక్రమాల పాలలో మునిగి వున్నప్పటికీ వారిచేత వెట్టిచాకిరీని అధికారు చేయిస్తారు. కమ్యూనిస్టు సభ్యుడు ఎన్నికైతే వీటన్నింటినీ ఆ సభ్యుడు బయటపెడతాడని ఆ అధికార్లకు భయం అందుకనే కమ్యూనిస్టు సభ్యులను ఓడించి కాంగ్రెసును గెలిపించాలని వారు తీవ్రంగా ప్రయత్నించారు.

ప్రజలపై అనవసరంగా కేసులు

ఏజన్సీప్రాంత ప్రజలను భయపెట్టి లాంఠీసుకొనేందుకై వారిమీదఏవేవో పనికిమాలిన పాతకులుమాపి అధికార్లు కేసులు పెట్టారు మంచానికి ఉపయోగించుకొనేందుకై చిన్న కొయ్య కడవినుండి తెచ్చివాడన్న నేరంపైన ఒకరిపైన అధికార్లు కేసు నడిపించారు.

అలాంటి పాతకులతోనే వెంకటాపురం ప్రాంతంలో 50, 60 కేసులు అధికార్లు పెట్టారు. ఇలప మోయడానికి నిరాకరించి సంగుకు చంద్రుపల్లి ప్రాంతంలో అనేకమంది మీద కేసులుపెట్టారు. పందిళ్లు వేసుకొనేందుకై ఎంతో కాలంకింద తెచ్చుకున్న వెదుళ్లు అప్పుడే అడవినుండి తీసుకొచ్చినట్లు చిత్రించి కేసులు పెట్టారు.

ఏజన్సీప్రాంతప్రజలకు చెల్లించుచున్న వేతనాలు అతిస్వల్పం. కేటకు చిత్రాలు ఒకబస్తా సేకరించినందుకు ఇచ్చే వేతనం నాలుగు రూపాయలు మాత్రమే తక్కువ వేతనాలతోడు వాటినికూడ సకాలంలో అధికార్లు చెల్లించడంలేదు. గత వర్షాకాలంలో కృష్ణాపురం ప్రాంతంలో కలంను మోసినందుకు ఇవ్వవలసిన వేతనాలను ఇంతవరకూ అధికార్లు చెల్లించలేదు ఎప్పుడు రాయబారాలు నడిపినప్పటికీ అక్కౌంట్లు తయారు చేస్తామనీ, త్వరలో చెల్లించుతామనీ ఒకే రకమైన జవాబు చెబుతూంటారు మళ్ళీ గ్రామాల్లోకి వెళ్ళి కమ్యూనిస్టులకు రిపోర్టు చేసినందుకు ప్రజలను అధికార్లు బెదిరిస్తుంటారు. ఇలాగే కాన్సాల్, దురాగతాలు అధికార్లు చేయకపోటువంటి వారు గ్రామాల్లోకి అడుగుపెట్టడం కూడా దుర్భరం కావచ్చు.

అడవులనుండి కలపను తెచ్చుకొని, గ్రామాలకి మోసుకొచ్చి నాలుగు విదులు అణాలకు అమ్ముకుంటే వారిపైన చర్యలు అధికార్లు తీసుకొనడం పరమ దారుణం.

గ్రామాల్లో నివసించేవారు బండ్లమీద ఎంత వంటచెరకునైనా తీసుకొని పోతూంటే అధికార్లు ఏమీ అనడంలేదు - పలాంటప్పుడు కోయప్రజలు నెత్తిన వేసుకొని వెళ్ళి కొద్దిధరకు అమ్ముకొని బ్రతుకుతూంటే వారిపైన దౌర్జన్యాలు తీసుకొనడం మెందుకుకో! అందువల్ల కోయలు తీసుకెళ్ళే కట్టెల మోపులుపైన ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి ప్రసంగం

శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి (కా. ఇం. ప్ర. సం.) మాట్లాడుతూ ఇలాఅన్నారు:

"రాష్ట్ర ప్రజలెదుర్కొనే సమస్యలను గవర్నరు తన ప్రసంగంలో ప్రస్తావించలేదు అందువల్ల ఆయన ప్రసంగం నిస్సారంగా ఉంది. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగాయనడం వాస్తవాలకు పూర్తిగా విరుద్ధం ఎక్సైజు, అటవీ, పబ్లిక్ వర్క్సుశాఖల కంట్రాక్టరు కాంగ్రెసు తరఫున డబ్బు సంచులతో ఎన్నికల రంగంలోదిగారు. డబ్బు ప్రవాహం వలె ప్రతిచోటాపారింది. దాని దుష్ఫలితాలు ప్రతిచోటాకనుపించాయి మతిలేపివేయేటంతగా ఓటర్లచే సారా తాగించారు. ఓటర్లను కొనడానికి, అధికారచేత వారిపై ఒత్తిడితేవడానికి వీలుగానిచోట కాంగ్రెసువారు కాడియిలానికి, గూండాయిలానికిదిగారు. అవిభక్తగా ఓటర్లను లాంఠీసుకో మాచారు. ప్రతిపక్షంపైన కూడ కాంగ్రెసువారు ఆరోపణలు చేశారు. అలాంటప్పుడు వాస్తవం బయటికి రావడానికి ముఖ్యమంత్రి న్యాయ విచారణ సంఘాన్ని నియమించడం చాలా మంచిది. న్యాయ విచారణ సంఘాన్ని నియమించడానికి కాంగ్రెసు ఒప్పుకొనకపోతే ప్రతిపక్షాలపైన కాంగ్రెసువారు చేసినవిరోధాలమైన ఆరోపణలేనని రుజువు అవుతుంది. న్యాయ విచారణకు నిలబడడానికి కాంగ్రెస్ వారు భయపడుతున్నారని తీర్మానించుకోవలసి వస్తుంది.

"శ్రీ కొండా లక్ష్మణ్ ప్రగల్భాలు"

మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ అసెంబ్లీ ప్రగల్భాలు పలికారు. నల్లగొండను "తెల్లగొండ" చేస్తానన్నారు. నల్లగొండజిల్లా నుండి కమ్యూనిస్టులను తుడిచివేస్తానని విదిరారు, అయినప్పటికీ కమ్యూనిస్టులు ఆ జిల్లాలో విజయం పొందారు. ఒకరిపైమరొకరు తీవ్రమైన ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకొన్న శ్రీ కొండాలక్ష్మణ్, ప్రగడ కోటయ్యగారిద్దరూ ఓడిపోయారు.

"నువ్వు కొన్ని లక్షలు డబ్బు దిగుమింగావంటే-నువ్వు కొన్ని లక్షలు డబ్బు దిగమింగావని" వాళ్ళిద్దరూ శాసనసభలో ఆరోపించుకొన్నారు అయినా ఆ ఆరోపణలపై ప్రభుత్వం విచారణ జరిపించలేదు ఏమిసాచివిరికి ఈ ఇద్దరు అవినీతి పరులమీద చిన కొండూరు, చిరాల నియోజకవర్గాల ప్రజలు తీర్పు చెప్పారు.

విజాయితీతో కూడిన పరిపాలనను ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇటీవల చెప్పారు. ఆ హామీను ఆచరణ ద్వారా రుజువు చేసుకోవాలి ఈ సందర్భంలో మహబూబ్ నగర్ జిల్లాలో "దేశధ్రిక్" గయాలంలోని ఒక పాదం గుర్తుకు వస్తున్నది "పట్టి మాటలు కట్టిపెట్టోయ్, గట్టిమేల్ తలపెట్టవోయ్,...పూనాదీవెనా ఒకమేల్ చేసి ఆనులకు చూపవోయ్" అన్నారు మహాకవి

సోషలిజం రాజాలు, నవాబులతోనా?

సోషలిస్టుతత్వాలు సమాజాన్ని స్థాపించుతానని కాంగ్రెసు పక్షంలో రాజాలు, నవాబులూ కూర్చుని ఉండడం ఆశ్చర్యం గా ఉంది.

తెలంగాణా పేదరైతులపై పన్నుల భారం తగించేందుకై అనంతరామన్ కమిటీ నిఘాయిలను వెంటనే ప్రభుత్వం అమలు జరపాలి."

ఆతర్వాత శ్రీయుతులు జి. నరసింహారావు (కాం), అప్పలనాయుడు (స్వ), మారారెడ్డి (స్వ) సీతయ్యగుప్తా (కాం), వాసుదేవరావు (కాం) గార్లు కూడా మాట్లాడారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ వార్షికోత్సవం

విజయవాడ, మార్చి 23

విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ 16 వ వార్షికోత్సవం నిన్న యిచ్చట జరిగింది.

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ యస్. ఎ. కరీం యీ సందర్భంలో ప్రసంగిస్తూ, భారతదేశం వ్యవసాయ అభివృద్ధికి ఎక్కువగా కృషి చేసి స్వయంపోషకంగా తయారు చేసుకోవాలన్నారు. ఇందులో ఇంజనీర్ల బాధ్యత ఎక్కువగా ఉంటుంది, వారు విద్య పూర్తిచేసిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయటానికి పూనుకోవాలని విద్యార్థులను కోరారు.

ప్రిన్సిపాల్ శ్రీ యం. జి. దేవిడ్ గారు అతిథులకు, సభికులకు స్వాగతం చెప్పారు.

విద్యార్థి ప్రతినిధి శ్రీ కె. జవహర్ లాల్ నివేదికను సమర్పించారు.

ఆటలపోటీలలో గెలుపొందినవారికిటి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యస్. రామారావుగారు బహుమతులు పంచిపెట్టారు.

తర్వాత విద్యార్థులు "నాటకం" అను నాటకాన్ని ప్రదర్శించారు

రష్యన్ జనరేటర్ల దిగుమతికి చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 24

100 మెగావాట్ల శక్తిగల జనరేటర్లను దిగుమతి చేసుకొనడానికి పోలియట్ దేశంతో సంప్రతింపులు సాగుతున్నాయని నేడు లోక్ సభలో ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ కైకుళులాల్ హాథీ చెప్పారు

శ్రీ సాధనగుప్త మరికొందరు అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ, యీ సంప్రతింపులు జరపడానికీ, ఆ జనరేటర్లు ఇవ్వడానికీ, అవి మన భారతీయ పరిస్థితులకు అనుకూలమా కాదో తెలుసుకొనడానికీ ఒక సాంకేతిక నిపుణుల బృందం రష్యా వెళ్లిందన్నారు.

ఇప్పటి ఆలోచనబట్టి ప్రస్తుతానికి నాలుగు జనరేటర్లను తెప్పిస్తారు. వీటిలో మూడింటిని బీహారులోనూ, నాల్గవ దానిని మద్రాసు రాష్ట్రంలోనూ నెలకొల్పుతారు.

వ్యవసాయ కళాశాలలపై తనిఖీ

న్యూఢిల్లీ, మార్చి 24

బోధనా సదుపాయాలు సరిగాలేని వ్యవసాయ కళాశాలలు పెరుకుండా ఆపడానికి ఒక గుర్తింపు సంఘాన్ని నియమించాలని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ నిర్ణయించింది

ఈ విషయాన్ని నేడు లోక్ సభలో వ్యవసాయ విద్యాభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరిస్తూ ఆ మంత్రిత్వశాఖ ఉపమంత్రి శ్రీ ఎ.ఎం. థామస్ చెప్పారు.

ఆల్జీరియా కార్యనిర్వాహక వర్గం త్వరలో ఏర్పడాలని ఆల్జీరియా ప్రభుత్వ డిమాండ్

రాబట్, మార్చి 24

ఫ్రాన్స్-ఆల్జీరియా యుద్ధవిరమణ ఒప్పందం ప్రకారం సంధికాలంలో ఆల్జీరియాలో ప్రభుత్వ కార్యకలాపాలకు తోడ్పడటానికై త్వరలో 12 మంది గల ఒక కార్యనిర్వాహక వర్గం నెలకొల్పాలని ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం నేడు కోరింది.

రాబట్‌లో ఒక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ ఆల్జీరియా ప్రభుత్వంలోని సమాచారమంత్రి శ్రీ యాజిట్ ఇలా అన్నారు:

"ఖైదీలు త్వరలో విడుదల కావటానికి అవసరమయిన చర్యలు తీసుకోవడం అవసరం"

శ్రీ కొల్లా వెంకయ్య ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

దానికి బదులు కొన్ని వర్గాల వారి స్వప్రయోజనాల కోసం కుదించబడుతున్నదని స్పష్టం.

పాలకపార్టీ వైపరీత్యం

"ఎన్నికల ముందు వివిధ పార్టీల ప్రతినిధులు సమావేశమై ఒక ప్రవర్తనా నిబంధనావళిని రూపొందించారు. అందులో పాలక పార్టీ కూడా భాగస్వామియే; కాగా, ఆపార్టీ ఆనిబంధనలను పూర్తిగా అగౌరవ పరచడమే గాక ఉల్లంఘించింది. ఈ విషయాన్ని మన ప్రజలూ, ప్రజాతంత్ర వాదులూ ముఖ్యంగా గుర్తుంచుకోవాలి. ప్రజలు రాజకీయంగా వైతన్యవంతులైనప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.

"కాబట్టి ఈ సంఘటనలపై విచారణ జరిపించడం చాల అవసరం ఈ ప్రమాదాలు ఎంగుకు సంభవిస్తున్నాయో కనుగొని వాటిని తొలగిస్తేనే తప్ప ప్రజాస్వామ్యంలో మన ప్రజల విశ్వాసం పడిలిపోతుంది. ఇక పోలీసులు ఎంత పక్షపాత వైఖరి ప్రదర్శించారో తెలుసుకోవాలంటే ఒక్క నలగొండ ఉదాహరణను తీసుకుంటేనే సరిపోతుంది. అక్కడ 400 కేసులు ఇంకా నడుస్తున్నాయి

దామాషా ప్రాతినిధ్యానికి ప్రమాదం

"ఉపాధ్యాయుల నియోజకవర్గాల వంటి నియోజకవర్గాలను పెద్దవిగా చేసేసే తప్ప దామాషా పద్ధతిపై శాసనమండలికి ఎన్నుకొనడమనే సూత్రమే దెబ్బతింటుంది (ఈ నియోజకవర్గాలలో ఎన్నికలు సింగిల్ ట్రాన్స్ఫరబుల్ ఓటింగ్ పై జరుగుతుంది-సం.) ఇప్పుడు చేసిన డీలిమిటేషన్ కూడ సరికాదు 25 లక్షల జనాభాగల జిల్లాకు రెండు స్థానాలిచ్చారు; అలాగే 15 లక్షల జనాభాగల జిల్లాకు కూడ రెండు స్థానాలిచ్చారు.

"మన్నిపాలిటీల శాలాన్ని మూడేండనుండి ఐదేండ్లకు పొడిగించడం తప్పు పైగా మూడేండ్ల కాలం పరిపోవుటాయన్న సమ్మకంతో ఎన్నికైన ప్రస్తుత మున్సిపాలిటీల కాలాన్ని మరో రెండేండ్లపాటు పొడిగించడం ఇంకా తప్పు

రాయలసీమ క్షామం

"రాయలసీమ జిల్లాలలో తీవ్రక్షామ పరిస్థితులు ఏర్పడడం ఆందోళన కలిగిస్తున్నది. అక్కడ సహాయపడాలంటే, గ్రామీణ విద్యుద్గీకరణను విస్తరింపజేసి వ్యవసాయానికి పరికరాలకు విద్యుత్తును సప్లయి చేయాలి. ఇదే సందర్భంలో శ్రీశైలం తదితర జిల్లాలలో భూమిశిస్తు బకాయిలు, ఎనిమిదేండ్ల నాటి అప్పులు ఇప్పుడే వసూలు చేయడం జరుగుతున్నదన్న విషయం గమనించాలి. ఇన్నాళ్ళుగా చేసుకున్న బకాయిలను ఒక్కసారి ఇప్పుడే చెల్లించడం రైతులకు చాలా కష్టం కాబట్టి, యీ బకాయిలను మాఫీచేయాలని కోరుతున్నాను.

దగుపాడు ఎగువకాల్వ

"దగ్గుపాడు ఎగువకాల్వ పథకాన్ని సత్వరంగా అమలు పరచాలి ఇందువలన ఒక లక్ష ఎకరాలు సాగుకు అభిసుంది తిరుమలశాడులో మునిమురిక్ ప్రాజెక్టు విషయంలో లాగానే ఇక్కడకూడా ఈ ప్రాజెక్టువ్యయంలో నూటికి పదిరంతులు రైతులవద్ద నే వసూలు చేసి, మిగతా సొమ్మును ప్రభుత్వహామీమీద బ్యాంకులనుండి అప్పుగా పొందాలి. పైగా ప్రాజెక్టు నిర్మాణం తర్వాత వసూలుచేసే అభివృద్ధిపన్ను వుండనే వుంది; కాబట్టి ప్రభుత్వం ఆ హామీ యివ్వడానికిజంకనవసరంలేదు.

బంజరు సమస్య

"బంజరు భూములను కేటాయించే పద్ధతి చాలా లోపభూయిష్టంగావుంది ఉదాహరణకు, ఒకరికి లాభంకల్గించడం కోసం పేదరైతులకు అన్యాయం చేసిన ఘటన వుంది. ఈ సందర్భంలో గుంటూరుజిల్లాలో శ్రీ ప్రగడరంగయ్య, ఆయన సోదరులు ముగ్గురికి లాభం కలుగజేసుడానికి ముగ్గురు నలుగురు పేదరైతులను బంజరు భూములనుండి వెళ్ళగొట్టారు.

"ఆంధ్ర కాలిదారి పట్టం పుణ్యమా అని ఇక దేవాలయ భూములను సాగుచేసుకొనే కౌలుదార్లు మాత్రమే మిగిలారు. ఇప్పుడు వారిని కూడ ఏదో సాకుచూపి వెళ్ళకుల చేసున్నారు ఆ కౌలుదార్లుతమ జీవనానికి పడుపాటుం చూపాలని కోరినట్లు ఇది మరీ జోరుగా సాగుతోంది. ఇది హిందూదేవాలయ భూముల విషయంలో జరిగింది. ఇంతకూ ఇక్కడ విశేషమేమంటే, ప్రభుత్వం ఇట్టాన్ని అమలుపరచడానికి బదులు ఆ ఇట్టంలోని అంశాలకు భిన్నంగా వివాదపడిన వారిమధ్య రాజీకి పూనుకున్నది"

అంతకు ముందు జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులలో అనేకమంది ఎన్నికలలో జరిగిన అక్రమాలకు తీవ్రంగా విసన తెలిపారు.

శ్రీ బి గంగారాం (కా. ఇం. ప్ర): ప్రజల సొమ్ముతో తమ స్వంతి వ్యవహారంమైన తిరుపతి యాత్రలు సాగించడం సబబేనా? తమ వ్యాపారాల మీదనో, తమ పార్టీ వ్యవహారాల మీదనో పోతూ ప్రభుత్వ కార్లను ఉపయోగించడం న్యాయమా? ధరలను సరిదిద్దవలసి వుంటే తెలిసిన చౌకడిపోలు ఇప్పుడు సాగడంలేదు. బంజర్ల పంపిణీ పూర్తి కాకపూర్వమే అందుకోసం నియమించిన వారిని తీసివేయడం తప్పు.

అహిలాబాద్ జిల్లాలో గవాణా సదుపాయాలు అధ్వాన్నంగావున్నాయి. అసిఫాబాద్ వద్ద ఎన్నో ఏండ్లనాడో కూలిపోయిన బ్రిడ్జిని మూడేండ్ల నుండి ఇంకా కడుతూనే వున్నారు. ముట్నూరు-అదిలాబాద్ మధ్య రోడ్డు వేస్తే అక్కడి గిరిజన ప్రాంతాలకు సౌకర్యం. అదిలాబాద్ జిల్లాలో కుంటల జలపాతం నుండి విద్యుదుత్పత్తి అవకాశాలను పరిశీలించాలి చెలుకల, పెనవాగు, సందవాల ప్రాజెక్టులను త్వరగా నిర్మించాలి.

శ్రీ సింగరాజు రామచ్చన్నయ్య (ఉపా): మూడు లక్షల ఉద్యోగులు కోరినట్లు కనువుధిత్వాన్ని జీతంతో కలిపే సమస్య విషయం గవర్నరు ప్రసంగంలో లోపించడం శోచనీయం

సింహళానికి కూడా రష్యాచే పోలియో మందు బహూకృతి

మాస్కో, మార్చి 24

సింహళం బాలబాలికలకు సోవియట్ యూనియన్ రెడ్ క్రాస్ సంస్థలు 6 లక్షల మోతాదుల పోలియోమందును బహూకరించింది లోగడ సోవియట్ యూనియన్ పోలియోమందును మన దేశానికి బహూకరించిన విషయం పాఠకులకు విదితమే.

ఆర్థికపరిశీలన సమస్యపై గోష్ఠి

హైదరాబాద్, మార్చి 24

ఇటీవలనే ఇక్కడ యూనిఫుగుడా పారిశ్రామిక విస్ఫరణ కేంద్ర శిక్షణా సంస్థ యాజమాన్యాన మార్చి 26 వ తేదీన ఆర్థిక పరిశీలనా గోష్ఠి జరుగుతుంది దీనికి రాష్ట్ర స్థాయిగా 60 మంది ఉద్యోగులు హాజరవుతారు.

ఆల్విన్ మెటల్ వర్క్సు

(1 వ పేజీ తరువాయి)

ఇది నిదానంగానైనా జరగాలి. ప్రాజెక్టుల వల్ల కూడ సమస్యపూర్తిగా పరిష్కారం కాదు ఎందుకంటే తుంగభద్ర ఎగువ కాలువవల్ల పొగయ్యే భూమి కూడ దాదాపు లక్ష ఎకరాలు మాత్రమే

నిరుపయోగమైన ఎగువ పెన్నారు

ఎగువ పెన్నారు ప్రాజెక్టు నిర్మాణానికి 1 కోటి 50 లక్షల రూపాయలు ఖర్చయ్యాయి. కాని, ఆ ప్రాజెక్టులో నీరు లేకపోవడం వల్ల కొంత ప్రయోజనం కలిగింది.

విద్యుచ్ఛక్తిని సరింపజేయడమంటే దానివల్ల ఎంత ఆదాయమొస్తుందనేది ముఖ్యమైన అంశం రాయలసీమ రైతులకు సంబంధించినంతవరకు విద్యుచ్ఛక్తి బోర్లు నూచించినటు 11 శాతం లాభాలు రావాలనే సూత్రం పరిపజేయలేమ. అందువల్ల యెక్కువ గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసేందుకు మరో మార్గం వెతకాలి

పంజాబు రాష్ట్ర ఫరీతాలనుబట్టి మన రాష్ట్రంలోకూడా పంటల భీమా పథకం అమలు జరిపి చూడవచ్చు.

ప్రతిపక్షం ప్రతిపాదించిన సవరణలన్నింటినీ నిరాకరించి గవర్నరు ప్రసంగాన్ని ప్రతిపాదించిన అభినందన తీర్మానాన్ని శాసనమండలి ఆమోదించింది

మంగళగిరి ఎన్. టి. సి. యూనియన్ విజయం

మంగళగిరి మార్చి 20

గుంటూరుజిల్లా మంగళగిరి నేషనల్ టుబాకో కంపెనీ లేబరు యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. రాఘవులు గారిని కంపెనీ మేనేజమెంటు 1958 లో డిస్మిస్ చేసింది దీనిపై యూనియన్ లేబరుకోర్టు, హైకోర్టులకు వెళ్ళింది. తర్వాత మేనేజమెంటు, యూనియన్ సంప్రతింపులు కృషి ఫలితంగా మార్చి 13 వ రాఘవులు గారిని పనిలోకి తీసుకొనడం జరిగింది. కార్మికులు వుత్సాహముతో అధ్యక్షుడికి సన్మానం గావించి నేడు 1000 మందితో ఊరేగింపు జరిపారు వూరేగింపు అనంతరము జరిగిన బహిరంగ సభలో కార్యదర్శి శ్రీ వందనం, మంగళగిరి జిల్లాకు లేడీ యూనియన్ ఆర్గనైజరు శ్రీ ఎ శివరామకృష్ణయ్య గార్లు యూనియన్ చేసిన కృషిని వివరించారు. సమావేశానికి శ్రీ కె. కామయ్యగారు అధ్యక్షత వహించారు

మాసూళ్లు ముగిసిన కొత్తలోనే బియ్యం ధరల పెరుగుదల

భూస్వాములు ధాన్యం దాచివేసిన ఫలితం: రాజమండ్రిలో పేదల భయాందోళనలు

రాజమండ్రి, మార్చి 20

రాజమండ్రిలో నెలరోజులుగా ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరగడం మూలంగా ప్రజలలో తీవ్రమైన ఆందోళన ఏర్పడింది దీనికి ప్రధాన కారణం భూస్వాములు ధాన్యాన్ని దాచడమేనని చెప్పబడుతున్నది. మిల్లర్లుకూడ యీ విషయాన్ని చెబుతున్నారు.

దీని మూలంగా రేట్లు యీ క్రింది విధంగా పెరిగినవి:

"కిచిడిపాతిని కుందరు 2-88నుండి రు. 8-13; కొత్తది 2-12 నుండి రు 2-50, కృష్ణబాటాలు పాతివి 2-50 నుండి 8-00; కొత్తది 2-87 నుండి 2-68, యస్. యల్ ఓ పాతిది 2-62 నుండి 2-87; కొత్తది 2-31 నుండి 2-86, అక్కుర్రు పాతిది 2-50 నుండి 2-75; కొత్తది 2-18 నుండి 2 44"

ఈ ధరలు యింకా పెరిగే సూచనలున్నాయని చెప్పబడుతున్నది పంటలు పండిన క్రొత్తలో రేటు యీ విధంగా వుంటే జూలైనుండి సెప్టెంబరు మాసాలలో పరిస్థితి ఏమి కానున్నదో అని భయపడుతున్నారు. పై పరిస్థితులు వలన పేద, మధ్యతరగతి ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. (వి.వి.)

సభలు - సమావేశాలు

దక్షిణ నెల్లూరు జిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం నెల్లూరు కాలేజీలయందు 26-8-12న మధ్యాహ్నం 2 గంటలనుండి జరుగుతుంది.

* * *

మార్చి 28, 29, 31 తేదీలలో నెల్లూరులో దక్షిణ నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం జరుగుతుంది. ఏప్రిల్ 2 వ తేదీ ఉదయం 8 గంటలనుండి నెల్లూరులోనే జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం జరుగుతుంది. ఈ సమావేశాలలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు పాల్గొంటారు.

విజయవాడలో ఎన్నికల ప్రచారానికి శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాద్ మార్చి 25

విజయవాడ దక్షిణ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంలో శ్రీ సంజీవరెడ్డి ఏప్రిల్ 3, 9 తేదీలలో విజయవాడ వెడుతున్నారు.

శ్రీ సంజీవరెడ్డి ఏప్రిల్ 2 వ తేదీన ఢిల్లీ వెళ్ళి 7 వ తేదీకి తిరిగి వస్తారు ఆ మరుసటిరోజున విజయవాడ వెడతారు

శ్రీలక కళాశాల భవనాలకు శంకుస్థాపన

శ్రీ సంజీవరెడ్డిచే

హైదరాబాద్, మార్చి 25

విజయవాడలో నెలకొల్పనున్న శ్రీలక కళాశాల భవనాలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శంకుస్థాపన చేస్తారు ఏప్రిల్ నెల 7, 9 తేదీలలో శ్రీ సంజీవరెడ్డి ఇక్కడకు వచ్చినప్పుడు ఈ శంకుస్థాపన జరుగుతుంది.

కనిగిరి ఓటర్లకు శ్రీ కె. గురుస్వామిరెడ్డి కృతజ్ఞత

కనిగిరి, మార్చి 22

నెల్లూరుజిల్లా కనిగిరి నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు అభ్యర్థిగా తనను గెలిపించిన ఓటరు మహాశయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శ్రీ కోట పాటి గురుస్వామిరెడ్డి గారు ఒక ప్రకటన చేశారు.

నియోజకవర్గంలోని పార్టీశాఖలకు, పార్టీ శ్రేణులు ఖిలసుకు, ఇతర మిత్రులకు కూడా కృతజ్ఞతలర్పించారు.

ఏజన్సీ ప్రజలపై ఫారెస్టు ఉద్యోగుల ఎన్నికల కక్ష

కాంగ్రెసుకు ఓట్లివ్వలేదని కేసుల బనాయింపు; అధికార గర్వంతో ప్రజలపై దౌర్జన్యాలు

భద్రాచలం, మార్చి 22

భద్రాచలం డివిజన్ వెంకటాపురం రేంజి ఫారెస్టు ఉద్యోగులు రైతులపైన దౌర్జన్యాలుచేస్తూ అక్రమంగా కేసులు బనాయిస్తున్నారు. వెంకటాపురం పంచాయితీలోని బెస్తగూడెం రైతులు కమ్యూనిస్టుపార్టీకి ఓట్లు వేశారనే కక్షతో ఫారెస్టరు ప్రభాకరరావు (యీయన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మతి వాణీ రామారావుకు బంధువు) ఎన్నికలలో బాహాటంగా కాంగ్రెస్‌కు ఓట్లు వేయమని ప్రజలను బెదిరించియున్నాడు సుమారు 30 మంది రైతులపైన ఏ వాడో వేసుకున్న పాత పందిళ్ళు మార్చి 11 న కేసులు బనాయించాడు. ఆంక్షకుముందు మార్చి 9 న యీయన సెక్షనులోని గాన్లు పూసెం సర్వియ్య యిదే గ్రామ రైతు జాడి కీరు ఆనుగతిని నిష్కారణంగా వెళి తాడుతో కొట్టాడు. ఆ దెబ్బలకు అతను స్పృహతప్పగా వెంకటాపురం ఆస్పత్రిలో చేర్చబడ్డాడు. దీనిపై పోలీసులకు రిపోర్టు యివ్వబడింది రెండవరోజున కోర్టులో కేసు పెట్టాలని పోలీసు కుమార్తె తండ్రిని బండిపైన తీసుకొని వస్తుండగా దారిలో ఫారెస్టరు ప్రభాకరరావు గార్లు పూసెం సర్వియ్య వెంకటేశ్వరరావులు అతిన్ని కూడా కొట్టి అతనిపైన మళ్ళీ కేసు పెటారు ఈ విషయాలను శాసన సభ్యులు శ్రీ తహశీలుగారు స్వయంగా ఆ గ్రామం వెళ్ళి కలుసుకొని వెంకటాపురం రేంజుధర్మపీఠి తీసుకొనివచ్చారు. వారు న్యాయాలు కలుగజేస్తామని చెప్పి ఆ గ్రామం వెళ్ళి వారి ఉద్యోగస్థులకు అనుకూలంగా కేసులను మరింత కట్టుదిట్టం చేసుకున్నారని తెలుసున్నది

అదేవిధంగా వెంకటాపురానికి 25 మైళ్ళ పైనయున్న పేటకులగూడెం, మరికొన్ని గ్రామాలలో కమ్యూనిస్టులకు ఓటు వేశారని చెప్పి చిన్నచిన్న కారణాలు తెచ్చుకొన్నందుకు కూడా కేసులు పెట్టారు. ఈ విధంగా ప్రజలపైన కక్షతో కాంగ్రెసు కార్యకర్తలుగా అక్కడి ఫారెస్టు ఉద్యోగులు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం వీరి దౌర్జన్యాలను వెంటనే అరికట్టాలనీ కేసులు రద్దు చేయించాలనీ ఆ ప్రాంత ప్రజలు కోరుచున్నారు (వి.వి.)

సాలూరు వర్తకులపై ఎన్నికల కక్ష

సాధించే తీర్మానం

మున్సిపల్ కౌన్సిల్‌లో ఓటమి

సాలూరు మార్చి 22

శ్రీకాకుళంజిల్లా సాలూరు మ

నదీజలాల సమస్య :

'ముఖ్యమంత్రులు సమావేశం రావాలని నేనుచెప్పలేదు'

గవర్నర్ ప్రసంగంపై చర్చకు శ్రీ సంజీవరెడ్డి సమాధానం: ప్రతిపక్షం సవరణల త్రోసివేత

హైదరాబాద్, మార్చి 24

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు శాసన సభలో మాట్లాడుతూ, అంతర్రాష్ట్రనదీజలాల సమస్యపై అయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరగాలని తాను సూచించిన మాట వాస్తవం కాదన్నారు తన మిత్రులు కొందరు ఇలాంటి సూచన చేశారని, అయితే ఇలాంటి సమావేశానికి తగు సమయం రాలేదని తాను అభిప్రాయపడ్డానని చెప్పారు.

గవర్నరు ప్రసంగంపై మూడు రోజులు జరిగిన చర్చకు శ్రీ సంజీవరెడ్డి సమాధానమిస్తూ, అంతర్రాష్ట్ర నదీజలాల సమస్యను గూర్చి బహిరంగంగా చర్చించి లేనిపోని చిక్కులు తెచ్చిపెట్టవద్దని సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

తాను ఈ సమస్యనుగూర్చి వివరంగా పరిశీలించి, అధికారులతో చర్చించవలసి ఉందని చెప్పారు ఆ తర్వాతే ఏ దర్యాప్తు అయినా తీసుకోవలసుందు తాను ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య, శ్రీ తెన్నేటి విశ్వనాథం వంటివారితో సంప్రతిస్తానన్నారు

ఈలోగా ఈ సమస్యను గూర్చి బహిరంగంగా చర్చించ మానడదని కోరారు ప్రధానవిషయం ఈ సమస్యను పరిష్కరించడమే గాని లేనిపోని చిక్కులు తెచ్చిపెట్టకోవడం కాదని చెప్పారు

ఈ సమస్య పరిష్కారం కాకపోతే, మనం కొట్లాడుకొని, ఏమీ చేయలేకపోయామని మన ముందుతరంవారు మనలను ఖండిస్తారన్నారు.

గోదావరిపై పోలంపాడు, కృష్ణానదిపై శ్రీశైలంవంటి ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు, కొన్ని ఇతర రాష్ట్రాల ఆక్షేపణవల్ల ఆగిపోవడం దురదృష్టకరమని చెప్పారు

ఈ ప్రాజెక్టులు రెండూ తృతీయ ప్రణాళికలో చేర్చబడాయని తెలియజేశారు పోలంపాడు ప్రాజెక్టు ఇతర రాష్ట్రాల ప్రయోజనాలకు నష్టం కలిగించలేదని చెప్పారు శ్రీశైలం ప్రాజెక్టుకు ఎక్కువ నీరు అవసరం లేదనీ అదనపు నీరు పోవడంమూలంగా కొంత నష్టం జరగవచ్చునని చెప్పారు

ఈ రెండు ప్రాజెక్టులను చేబట్టవచ్చుననే విశ్వాసం తమకు ఉందన్నారు ఈ సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలనే ఆసక్తి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నందువల్ల కొంత ఆలస్యం జరిగితే జరగవచ్చునని చెప్పారు

పోలంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులకు ప్రథమ ప్రాధాన్యత యివ్వబడుతుందని శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు [నాగార్జునసాగర్ ప్రాజెక్టును గూర్చి ప్రస్తావించకూడదని చెప్పలేదు.] వీటిని సాధించలేకపోతే, మనం తరం వారు మనలను క్షమించరని చెప్పారు.

ఆయన తన ఉపన్యాసం ప్రారంభించి సూతాపి సభ్యులందరికీ అభివందనలు తెలిపారు బలమైన ప్రతిపక్షం ఏర్పడినందుకు తనకు విచారమేమీ లేదన్నారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు:

రాష్ట్రంలో నేను లక్ష్యం ప్రతిపక్షాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం ఎప్పటికీ తప్పులు చేయలేదని వాదించ లేను. తెలిసో, తెలియకో మనం తప్పులు చేసాము అయితే విమర్శ నిష్పక్షపాతంగా, సామరస్యంగా ఉండాలి

ఎన్నికలలో ఘర్షణలు

ఎన్నికలలో ఘర్షణలను ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు:

ఈ విషయంలో ఎవరు చెప్పిందీ కాదు. చలసిన పని లేదు దుర్మార్గం అంతా కాంగ్రెసులోనే లేదు లేకపోవలం కమ్యూనిస్టులలోనే లేదు ఉద్దేశం తిగ్గడానికి మీరూ, మేమూ కలసి ఆలోచించు కోవాలి.

1957 లోకంటే యిప్పుడు ఎక్కువ ఉద్రేకం ఉందని నేను అనుకోను 1957 లో కేసులు ఉపసంహరించుకోవడంవల్ల మంచి వాతావరణం ఏర్పడుతుందని నేనూ, సుందరయ్యగారూ అనుకొన్నాము

ఎన్నికలు మొత్తంమీద ప్రశాంతిగానే జరిగాయి. హింస, ఉద్రేకం కొన్ని నియోజకవర్గాలలోనే జరిగింది

నేను గాని, సుందరయ్యగారు గాని, ఇది కాంగ్రెస్ ద్వారా మాత్రమే జరిగిందని గాని, కమ్యూనిస్టుల ద్వారా మాత్రమే జరిగిందని గాని ఖచ్చితంగా చెప్పలేము అయితే ఈ సంఘటనలు చెదురుమదురుగా మాత్రమే జరిగాయి.

ప్రతిపక్షం వారు చెప్పినట్టు మంత్రులు అధికార దుర్వినియోగం చేసి ఉంటే [illegible] ఎందుకు ఓడిపోయారు! అన్ని [illegible]లకూ అవకటని అడిగితే ఇప్పుడే చెప్పలేను.

విద్యుచ్ఛక్తి

విద్యుచ్ఛక్తి సమస్యను శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావించి, ఈ విషయంలో మన పరిస్థితి శోచనీయంగా ఉందన్నారు.

నిన్నటి పదేళ్ళలోనైనా మనం ఏమి చేయలేకపోయామనిపించడంలేదు కొన్ని ధర్మల్ స్టేషనులు కొన్ని కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలవు అయితే, శ్రీశైలంవంటి ప్రాజెక్టులు మాత్రమే ఈ సమస్యను పరిష్కరించగలవని చెప్పారు.

నదీ జలాల విషయాన్ని ఒక న్యాయస్థానానికి అప్పగించడం మొదట్లో బాగానే ఉండవచ్చునని, అయితే ఈ దశలో ఇది సక్రమమేనా అంటే అనుభవం తరువాతకు తెలియవచ్చునని శ్రీ సంజీవరెడ్డి అన్నారు

సుందరయ్యగారు ఎన్నో పనులు చేయగలంటారు. అయితే ఎక్కువ మందిపై పన్ను వేయకూడదంటారు ప్రజలలో నూటికి 99 మందిని పన్నుల నుండి మినహాయిస్తే, నూటికి ఒక్కరిపై మాత్రమే పన్ను విధిస్తే, అడబ్బు మన అభివృద్ధి కార్యాలకు సరిపడితే, నేను చాలా సంతోషిస్తాను అయితే అవిధంగా జరిగేటట్టు కనపడదు

రాష్ట్రంలో రెండువందల ధనికకుటుంబాలు ఉండవచ్చు. ధనికులపై పన్ను వేయమని ఎల్లప్పుడూ అంటూ ఉంటారు. ఆ ధనికులు ఎవరో మాకు చెప్పండి. నిరమంగా చెబితే, మేము ఆలోచిస్తాము చిన్నరైతుతో సహా అందరూ ముందు తిరాలవారి కోసం త్యాగం చేయాలి

మూడో యూనివర్సిటీ స్థాపన విషయం మాత్రప్రాయంగా అంగీకరింపబడింది. మొదటిదశ పూర్తి కాగానే, నాగార్జున సాగర్ పథకం చాలా అభివృద్ధి అవుతాయి.

తిరుపతి విద్యార్థుల కోర్కెలు

తిరుపతి విద్యార్థుల కోర్కెలు చాలా స్వల్పమైనవి. వాటిని తేలికగా అంగీకరించ వచ్చునని కొంటాను అయితే, యూనివర్సిటీ స్వాతంత్ర్య స్వతంత్ర మైనది వారికి ప్రభుత్వం ఏవిధంగా ఉత్తర్వులు పంపలేదు? మేము ఆ విధంగా చేస్తే, కోర్కెలు గెలిచినట్టవుతాయని గోల బయలు దేరుతుంది.

శ్రీ సుందరయ్య: మనం వారికి డబ్బు ఇస్తున్నాము అందుచేత వారికి కొన్ని విషయాలు చెప్పే హక్కు మనకు ఉంది.

ముఖ్యమంత్రి: కాని సర్వతంత్ర స్వతంత్ర ప్రతిపత్తిగలవంటే వ్యవహారంలో కోర్కెం కల్పించుకొన్నట్లు అవుతుందని నాభిప్రాయం

శ్రీ సుందరయ్య అవసరమైతే, వాటిని సాధించడానికి ప్రభుత్వం ఆర్డినెన్సు జారీచేసినా మేము అలాంటి చర్యను బలపరచవలసి అయితే మళ్ళీ తొలిచేముందు పరీక్ష ఫలితాలు ప్రకటిస్తారా లేదా అనేది ఇప్పటి సమస్య

ముఖ్యమంత్రి నేను ఈ సమస్యను పూర్తిగా పరిశీలించలేదు

ఇతిహాసుల్ ముస్లిమీన్ చాలా విస్తృతంగా మతతత్వాన్ని ప్రచారం చేస్తున్నారు. ఇందులో జాగ్రత్తగా మిగిలి ఉన్నారు ఇటువంటి సంస్థను శ్రీ సుందరయ్యగారు వెనుకవేసుకొని రావడం విచారకరం.

శ్రీ సుందరయ్య నేను ఆ సంస్థను వెనుకవేసుకొని రావడమనే సమస్య లేదు. నేను కొన్ని ఉదాహరణలు మాత్రం చెప్పాను. అటువంటి ఘటనలు ఇక ముందు జరుగకుండా చూడాలని మాత్రం చెప్పాను.

ముఖ్యమంత్రి: ఇప్పుడు ముస్లిములలో జాగృతి కల్గుతూంది. వారు ఇప్పటి వోటర్లను విడదీసి కాంగ్రెసుకు ఓటు చేసారు అయితే, అటువంటి ఘటనలు జరగలేదా? అంటే జరిగాయి

అధికార వికేంద్రీకరణ అన్నది అన్నివిధాల అభిలషణీయమే ఇంకా కొన్ని అధికారాలు, మరి కొంత ధనం యివ్వాలి

ఇక పరిశ్రమల సంగతి; ఎరువుల ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగములో నెలకొల్పాలని అనుకొన్నాం ఒకరు 15 కోటు యిస్తామన్నారు బ్రజల నుండి రుణంద్వారా మరో 10 కోటు సంపాదించవచ్చునని అనుకున్నాము కాని ఆ తరువాత ఈ డబ్బును మరో కార్యానికి వినియోగించాలని బహుశా అనుకుని ఉంటారు. ఏమైనప్పటికీ ఈ ఫ్యాక్టరీ ఎప్పుడు కడుతున్నారు కదా!

శ్రీ తిరుమల రావు రెడ్డి: అభివృద్ధిలో మనం అందరితో పోటీ చూసుకుంటే, చిట్టచివర ఉన్నాం.

శ్రీ సంజీవరెడ్డి: నాగిరెడ్డికి అంతా వెనుకబడిఉన్నట్టు కనిపిస్తాం. అన్ని రాష్ట్రాలకంటే ఆంధ్ర వెనుకబడిందని అంటున్నాడు. అయితే ఢిల్లీలో ఉండికూడా అఖిలభారతదృష్టి అలవరచుకున్నట్టు కనపడదు.

శ్రీ సుందరయ్య: నాగిరెడ్డి చెప్పిన దంతా అఖిల భారత గణాంక వివరాలను బట్టే. రెండు సంవత్సరాలు కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న తిరువాతి భారత ప్రభుత్వ లెక్కలు వివరాలు కూడా శ్రీ సంజీవరెడ్డికి తెలియకపోవడం విచారకరం.

ముఖ్యమంత్రి: నేను లెక్కలవివరాల సంగతి మాట్లాడటంలేదు నేను కొన్ని రాష్ట్రాలలో పర్యటించాను. వీహాయిలో పారిశ్రామికాభివృద్ధి ఉన్నప్పటికీ చాలా వెనుకబడివున్నాం తలకొకటికీ పంటల ఉత్పత్తి విద్యుచ్ఛక్తి, పంటల వ్యవసాయ ఉత్పత్తులలో అన్ని రాష్ట్రాలకంటే వీహాయి చాలా తక్కువ.

శ్రీ నాగిరెడ్డి: నేను ఆంధ్రప్రదేశ్ వెనుకబడితనం గురించి మాటాడటం లేదు. అభివృద్ధి రేటుగురించి మాత్రమే మాట్లాడుతున్నాను.

శ్రీ సంజీవరెడ్డి: మనం వెనుకబడి ఉన్నందుకు నిరుత్సాహపడక్కరలేదు ఆత్మవిశ్వాసం, చొరవ, శ్రమించి పని చేయడం యివిముఖ్యం. ఇంతాజేస్తే రెండవ ప్రణాళిక కాలంలోనే గదా మనకు అంతా పరిశ్రమల దృష్టి కంటూ ఏర్పడుతున్నది.

శ్రీ సంజీవరెడ్డి తన ప్రసంగం ముగించుతూ సభలోని అన్ని పక్షాలవారు సహకరించాలని కోరారు.

ప్రతిపక్ష పక్షులు అనేక సవరణలు ప్రతిపాదించాయి అవన్నీ వీగిపోయాయి.

ఎన్నికలలో పాంయి, డబ్బు, గూండా దర్యలు ప్రయోగించిన విషయమై ఒక సవరణను, పన్నుల హెచ్చింపు సమస్యపై మరో సవరణను శ్రీ సుందరయ్యగారు ప్రతిపాదించారు. మద్య నిషేధాన్ని రద్దు చేయాలని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు మరో సవరణను ప్రతిపాదించారు.

రాష్ట్రాలకు పారిశ్రమలను యిచ్చే విషయంలో కేంద్రం చూపుతున్న వివక్షను వివరిస్తూ శ్రీ పి. రాజగోపాలనాయుడు ఒక సవరణ కరువు పరిస్థితి, ఎస్. జి వోలు టీచర్లగురించి శ్రీ వర్ధ్ర వేమయ్య మరో సవరణ ప్రతిపాదించారు. పారిశ్రమల ఇష్టస్థలాలను గురించి శ్రీ గంగి రామారావు ఒక సవరణ ప్రతిపాదించారు ఈ సవరణలన్నీ వీగిపోయాయి సవరణలకు అనుకూలంగా 65 మంది ఓటు చేశారు.

(వి. వి.)

డక్కా విద్యార్థి ప్రదర్శకులపై బాష్పవాయువు ప్రయోగం

డక్కా, మార్చి 24

డక్కా యూనివర్సిటీ ప్రాంతంనుండి ఊరేగింపు జరపడానికి ప్రయత్నించిన విద్యార్థి ప్రదర్శకులపై పోలీసులు నేడు బాష్పవాయు ప్రయోగం చేశారు

ప్రదర్శకులు డక్కా జైలు రోడ్డు వరకు వెళ్ళారు. అప్పుడు వారిని పోలీసులు ఆపి, లారీచార్జి చేశారు వారిని చెదరగొట్టడానికై బాష్పవాయువుకూడ ప్రయోగించారు తర్వాత కొందరిని అరెస్టు చేశారు.

కొత్తగూడెం కాల్పులు

వాయిదా తీర్మానానికి ముఖ్యమంత్రి వ్యతిరేకత

హైదరాబాద్, మార్చి 24

వాయిదాతీర్మాన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఇలాఅన్నారు:

"శ్రీ సుందరయ్యగారు చెప్పినదానికన్న ఈ విషయమై నా వద్ద ఎక్కువ వివరాలు లేవు 21 వ తేదీ రాత్రి సారాకొటువద్ద ఒక గోర్ఖాపూర్ కార్మికునికి, ఒక స్థానిక కార్మికునికి మధ్య జరిగిన ఘర్షణతో ఈ తతంగాదా ప్రారంభమయి సమాచారం వస్తుంటే కొత్తగూడెంవద్ద తగినంతమంది పోలీసులు లేరు అది 12 మైళ్ళ పొడవుగల పెద్ద పట్టణం

మనుపటిరోజు ఉదయం గోర్ఖాపూర్ కార్మికులు ఆంధ్ర కార్మికుల ఇళ్ళపై దాడిచేశారు ఫలితంగా ఒక కార్మికుడు చనిపోయాడు దానికి రెచ్చిపోయిన ఆంధ్ర కార్మికులు రామవరం కాంపులో గోర్ఖాపూర్ కార్మికులపై దాడి చేశారు. ఇలా ఘర్షణలు వ్యాపించాయి. పెద్దాపురి కారి ఇంటో దాన్కొని వున్న నల్లురు గోర్ఖాపూర్ కార్మికులను బైటికిలాగి కొట్టారు ఫలితంగా ఒకరు చనిపోయారు అదేవిధంగా పొలాల్లో దాన్కొనివున్న గోర్ఖాపూర్ కార్మికులపై దాడి జరిగింది ఒక గోర్ఖాపూర్ కార్మికుడు చనిపోయాడు కొత్తగూడెం ఖమ్మం, హైదరాబాదులనుండికూడా పోలీసులను హుటాహుటిగా పంపించాము పోలీసు ఇన్స్పెక్టరు జనరల్ కొత్తగూడెంనుండి బయలుదేరి వస్తున్నారు ఇక్కడికికొద్ది గంటల్లో రావచ్చు. గుంపులను చెదరగొట్టడానికీ, ఆత్మరక్షణకూ పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చింది. పరిస్థితి ఇప్పుడు అదుపులో వుంది

శ్రీ సుందరయ్యగారు ప్రస్తావించిన సూచనల విషయమై ప్రస్తుతం నేనేమీ చెప్పలేను వాటిని గురించి ఆలోచించాం. ఉద్రిక్త వాతావరణంలో సరియైన నిర్ణయాలకు రావడం కష్టం"

గోర్ఖాపూర్ కార్మికులను కొత్తగా తీసుకొని రాలేదని, చాలాకాలంనుండి వారిని నియమించడం జరుగుతున్నదనీ మేనేజిమెంటువారు చెప్తున్నారని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

భారతదేశంలో సాంఘిక న్యాయ ప్రాధాన్యం

వాణిజ్యసమాఖ్యసభలో నెహ్రూప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 21

అపారమైన సాంఘిక వ్యత్యాసాలున్న భారతదేశంలో సాంఘిక న్యాయం సాధించడం చాలా ముఖ్యమయినదని ప్రధాని నెహ్రూ నొక్కి వక్కాణించారు. పంచవర్ష ప్రణాళికలూ, ప్రభుత్వం అనుసరిస్తున్న మిశ్రమ ఆర్థికవిధానమూ-వీటి లక్ష్యం సాంఘిక న్యాయసాధన కేనని ఆయన అన్నారు

భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య 35 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"గత 15 సంవత్సరాలలో భారతదేశంలో నిద్రనుండి మేల్కొన్నవి కోట్లాదిమందికి అవసరమయిన పారిశ్రామికీకరణకూ, ప్రజల జీవనప్రమాణం పెంపుదలకూ ఈ కోట్లకు వారితీసాయి తిత్పిలితంగా దేశంలో ఇంకా ఎక్కువ వస్తువులు, సాంఘిక న్యాయమూ పెరగాలి."

సభకు కేంద్రమంత్రులు, ప్రణాళిక సభ్యులు, వివిధ రాష్ట్రాల వాణిజ్య దౌత్య ప్రతినిధులు, ముఖ పారిశ్రామికవేత్తలు హాజరయారు.

సభకు అధ్యక్షత వహించిన కిరందాస్ థాపర్ ఆర్థిక వ్యవస్థలో లాభదృష్టికి ప్రాధాన్యం ప్రభుత్వం గుర్తించాలనీ, పోటీలేని వ్యవస్థలో కూడా ఇది తప్పనిసరి అన్నారు.

భారత పరిశ్రమ ఆరోగ్యంగా వున్నందువల్ల శ్రీ యస్. ఏ. డేంజ్ ఆయన ఉపన్యాసాన్ని జరిగారు.

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"దేశంలో వర్గ తారతమ్యాలు ఇదివరకే వున్నాయి. వాటిని మరింత పెంచకుండా, సమరస పద్ధతిలో వాటిని తగ్గించాల్సిన ప్రభుత్వవిధానం మనం పరిస్థితి మారాలంటే నడుస్తున్నామనే సంతృప్తి కాకున్నది" దేశంలో ప్రయివేటుపరిశ్రమల స్థానాన్ని గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు.

"వ్యక్తులు పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు రావడం మంచిదే అలాంటి పరిశ్రమలను అణచివేయడం మంచిదికాదు ప్రయివేటు పరిశ్రమలకు ప్రోత్సాహం మిక్కువలసిందేగాని అవి గుత్త సంస్థలుగా ఏర్పడకుండా జాగ్రత్త పడాలి. ఎందుకంటే గుత్త సంస్థల పారిశ్రామిక రంగంలో స్పర్థను అరికడతాయి"

ప్రజల జీవితం మునుపటికన్నా మెరుగుగా వుందని ఇటీవల ఎన్నికల పర్యటన సందర్భంలో తాను గమనించానని, మారుమూల కారీ, అమీందారీ ప్రాంతాలలో మాత్రమే ప్రజలు ఆధోగతినుండి బయటపడలేకుండా వున్నారనీ అన్నారు.

ఏమైనా మొత్తంమీద దేశమూ, ప్రజలూ పురోగమిస్తున్నారని తాను ధీమా మాటాడాడని అన్నారు.

శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయం

గవర్నరుచే వజ్రోత్సవాలు ప్రారంభం

హైదరాబాద్, మార్చి 24

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయ వజ్రోత్సవాలను ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నేడు ప్రారంభించారు

సభకు ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ బూత్ల కృష్ణారావు అధ్యక్షత వహించారు.

గతఅర్ధశతాబ్దంగా ఈసంస్థ తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ శ్రీ బూత్ల రామకృష్ణారావు శ్రీ సచార్ గారు ప్రసంగించారు

ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య సభ్యులకు స్వాగతం చెప్పారు

ఈ సంస్థ గ్రంథాలయమేగాక, తెలుగు సాహిత్య విశ్వవిద్యాలయానికికూడా దోహదం చేసిన మహాసంస్థ.

ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయ నిర్మాణ పద్ధతుల ప్రదర్శనను రాష్ట్ర సమాచారమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం జరిపారు.

వజ్రోత్సవాలు జరుపదగినవాలని కోరుతూ ఉపరాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్, కేంద్రశిక్షణ మంత్రి శ్రీ వి. వి. గిరి, పశ్చిమ బెంగాల్ గవర్నరు కుమారి పద్మజానాయుడు మొదలగు ప్రముఖులు సందేశాలు పంపించారు.

గ్రంథాలయం అధ్యక్షుడు శ్రీ కోదాటి నారాయణరావు నివేదిక సమర్పించారు. కార్యదర్శి శ్రీ కోతుకూచి సాంబశివరావు వందన సమర్పణ చేశారు

భారతదేశానికి హట్టారాక

న్యూఢిల్లీ, మార్చి 24

ఇండోనేషియా ఉపాధ్యక్షుడు డా. మహమ్మదీ హట్టా ఇండోనేషియా నుండి నేడిక్కడికి వచ్చారు ఆయన భారతదేశంలో నాల్గు రోజులపాటు పర్యటిస్తారు

డా. హట్టా నేడు ప్రధాని నెహ్రూను కలుసుకొని ఆయనతో కలసి భోజనం చేసారు ఆయన ఇక్కడున్నప్పుడు ప్రణాళికా మంత్రిని, సమాచారశాఖా మంత్రిని కలుసుకొంటారు ఒకరోజు ఆగ్రాకు వెళ్ళి వచ్చి మార్చి 28 న వెళ్ళిపోతారు

కేంద్రానికి మైసూరు రుణం

అసలువడ్డీలకు మారిటోరియం ప్రకటించాలని సూచన

బెంగుళూరు మార్చి 22

కేంద్రానికి మైసూరు చెల్లించవలసిన అప్పులు, వాటివడ్డీల విషయంలో మొత్తంగా వ్యవహరించవలసినదిగా శ్రీ కంఠరి నేడు శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెడుతూ కోరారు. వడ్డీకి అసలుకు రెండేటిమీదా మారిటోరియం ప్రకటించాలని ఆయన కోరారు.

శ్రీమతి రీతాదేవి నాట్య ప్రదర్శన

విజయవాడ, మార్చి 24

జాతీయ పొదుపు ఉద్యమం పండగ్గుంగా నేటిరాత్రి యిక్కడి ఈశ్వర మహాలలో కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఏ. కరీం అధ్యక్షతన జరిగిన సభలో శ్రీమతి రీతా బి, ఎం. ఏ. నాట్యప్రదర్శనం యిచ్చింది. శ్రీమతి రీతా గజేంద్ర నాథ శాస్త్రి కూడ ముగ్గురు మనుమరాలు. ఆమె కూచిపూడినాట్యాన్ని, కథాకళి, మణిపుర నృత్యాలను చక్కగా ప్రదర్శించింది

ఈ ప్రదర్శనాన్ని నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావు గారు (ఏలూరు) నిర్వహించారు.

కుమారి మాలతి, కుమారి పద్మలు (విజయవాడ) కూడా నాట్యంచేశారు. కుమారి పద్మ సత్యభామపాత్ర సజీవ యించింది

సేమసల్ సేలింగ్సు ఆఫీసరు అసిస్టెంటు ఆఫీసర్లు పొదుపుఉద్యమ ఉపయోగాలను వివరించారు. జిల్లాలో పొదుపు లక్ష్యాలు మరి మేరకు సాధించగలరో తెలియజేశారు.

శ్రీమతి రీతా మార్చి 26వ ఏలూరులో కూడా నాట్య ప్రదర్శనం యిస్తుంది. 29 న బొంబాయి నుండి యూగోస్లేవియాకు నాట్య ప్రదర్శనం నిమిత్తం ప్రయాణ మవుతుంది (వి. వి.)

చలన చిత్రాల స్థాయి పెంపుదలకు అంచనాల కమిటీ సూచన

న్యూఢిల్లీ, మార్చి 24

చలనచిత్ర పరిశ్రమస్థాయి పెంచడానికి చలనచిత్ర సమితిని ఏర్పాటు చేయాలని లోకసభ అంచనాల కమిటీ సూచించింది.

కమిటీ నివేదిక నేడు లోక్ సభకు అరికటడం అవసరం.

వినోదానికీ, విద్యాబోధనా చలనచిత్రాలు సాధనాలయ్యేలా చిత్రనిర్మాణం కృషి చేయాలి. చలన చిత్రాలు మన నైతిక పతనానికి కారణభూతాలు కావడానికి మాకు మన పురోగతికీ, మనోవికాసానికి సాధనాలు కావాలి."

రోదసీ పరిశోధనల్లో అమెరికా రష్యాల సహకారం

ప్రపంచ శాంతికి దోహదం కాగలదని అధ్యక్షుడు కెన్నెడీ ప్రకటన

వెర్కాలీ, మార్చి 28

అంతరిక్ష పరిశోధనలో అమెరికా సోవియట్ దేశాల పరస్పర సహకారానికి అశేష ప్రాముఖ్యంగలదనీ. అది ప్రపంచ శాంతికి దోహదం కాగలదనీ అధ్యక్షుడు కెన్నెడీ నేడన్నారు.

కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తూ కెన్నెడీ ఇంకా ఇలా అన్నారు;

"రోదసీ యానంలో ఇతోధిక విజయాలను పొందేటి విషయంలో ఉభయ దేశాలూ సహకరించుకోవాలని నేను చేసిన ప్రతిపాదనను నికిటా క్రుశ్చేవ్ ఆమోదించినందుకు సంతోషంగా వుంది సంప్రదింపులకు అంగీకరించడమే ఒక ఒప్పందానికి ఎల్లప్పుడూ దారితీయదని మాఅనుభవం అయితే ఉభయదేశాలు సమష్టిగా కృషిచేయడమే జరిగితే, దానికి అపార ప్రాధాన్యం మన్నగా నేమాట మాత్రం నిజం. దీనివల్ల శాస్త్రీయ విజ్ఞానానికి ఇందువల్ల అపార లాభాలు చేకూరగలవు. అంతేకాన్నా ఎక్కువగా నే ప్రపంచ శాంతికి లాభదాయకం కాగలదని ఆశిస్తున్నాను.

అంతరిక్ష శాస్త్రంలో సోవియట్, అమెరికా దేశాలు సహకరించి కృషి చేయడంవల్ల ఉభయులకు చేయవలసిన పరిశోధనలన్నవాటిని విభజించేసే అంశాలకే ప్రాముఖ్యం ఏర్పడుతుంది" అధ్యక్షుడు తన ప్రసంగంలో

విమాన ప్రమాదంలో

107 మంది మృతి

మనీలా, మార్చి 24

గత వారం మధ్యలూజాన్‌లోని కార్క్ విమానాశ్రయంనుండి గువాంకు బయలుదేరిన అమెరికా విమానంలోని 107 మంది మరణించినట్లే.

ఈ విమానంలోపల అమెరికా వైమానికదళం సిబ్బందితో గాలించింది. వారి ప్రయత్నాలు ఫలించలేదు. దృశ్యమయిన విమానంశకలం అన్వేషణ ఆపివేయబడినదిగా అమెరికా విమానదళ [illegible] నేడు [illegible]

ఎన్నికల పత్రాల పరిశీలన

ఎన్నికలకమిషన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 24

ఎన్నికలపత్రాలను ప్రజలు రికార్డులో విషయమును ఎన్నికల కమిషన్ క్రింది విధంగా ప్రకటిస్తున్నది:

"నిబంధనల ప్రకారం రుసుము చెల్లించి ఆయా ఎన్నికల పత్రాలను పరిశీలించే విషయమై అనేకమంది వాకబు చేస్తున్నారు.

ఉద్యోగిండ బడని బాలట్ పత్రాలు, ఉపయోగించిన బాలట్ పత్రాలు (చెల్లేవి మురిగిపోయి వి), బాలట్ పత్రాలు జారీ చేసినప్పుడు గుర్తుపెట్టుకొన్న ఎన్నికల జాబితాలు, పోస్టల్ బాలట్ పత్రాలు పొందిన వారు చేసిన ప్రకటన, వారి సంతకాలు అటెస్టేషన్-ఇవన్నీ కట్టలుగా కట్టి సీలువేసి వుంచబడుతాయి. ఇవి తప్ప మిగతా ఎన్నికల పత్రాలను ఎవరికి బాగా 93-వ నిబంధనల ప్రకారం రుసుము చెల్లించి పరిశీలించవచ్చు. ఎన్నికల ఖర్చులను తెలియజేస్తూ అభ్యర్థులు దాఖలుచేసిన పత్రాల నకళ్ళనుకూడా ఫోటోకాపీ ఒక్క రూపాయి ప్రకారం రుసుం చెల్లించి పొందవచ్చు.

విజయవాడ టెన్నిస్ ఆటలపై రేడియోసమీక్ష

విజయవాడ, మార్చి 24

విజయవాడ జింఖానా క్లబ్ వారిచే యేర్పాటు చేయబడిన క్రిష్ణన్-ఫేజర్ మొదలైనవారి టెన్నిస్ ఆటలపై మార్చి 25 ఆదివారం రాత్రి 9-50 గంటలకు ఆకాశవాణి విజయవాడ కేంద్రం ఆంధ్రలో సమీక్ష ప్రసారం చేస్తుంది.

చక్కెర ఫ్యాక్టరీలు మూసివేస్తామని యజమానుల బెదిరింపు

గోరఖ్ పూర్, మార్చి 22

తాము కోరిన సౌకర్యాలు ప్రభుత్వం కలుగ జేయకపోతే తమ ఫ్యాక్టరీలను మూసి వేస్తామని ఉత్తర ప్రదేశ్‌లోని 33 చక్కెర ఫ్యాక్టరీల యజమానులు ప్రభుత్వాన్ని బెదిరిస్తున్నారు

చేతన సంఘ నిర్వాహకులు, పెట్టుబడిపై ఎక్కువ వడ్డీ చెల్లించవలసి రావడం, తమవద్ద చక్కెరనిల్వలు పేరుకొనిపోయి వుండడం మొదలగు కారణాలవల్ల తాము ఫ్యాక్టరీలను నిర్వహించడం కష్టమవుతున్నదని వీరంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లోగడ విజ్ఞప్తులు పంపుకొనారు.

నిన్న భారత పండితాగార ఫ్యాక్టరీ సోసియేషన్ తూర్పు ఉత్తరప్రదేశ్ శాఖ సమావేశం జరిగింది.

సమావేశానికి శ్రీ [illegible] వారు అధ్యక్షత వహించారు; ఈ సమావేశంలో పై నిర్ణయం చేశారని తెలుస్తుంది.

జెనీవా సమావేశంలోకి ఫ్రాన్సును తేడానికి ప్రయత్నాలు

జెనీవా మార్చి 28

భారత రక్షణశాఖామంత్రి కృష్ణమీనన్ చేసిన ప్రతిపాదన ననుసరించి, జెనీవా నిరాయుధీకరణ సమావేశం లోకి ఫ్రాన్సును కూడా తేవడానికి, సమావేశ సహాధ్యక్షులయిన సోవియట్, అమెరికా విదేశాంగ మంత్రులు అప్పుడే ప్రయత్నాలు ప్రారంభించారని, అమెరికా ప్రతినిధివర్గ సభ్యులొకరు నేడు తెలిపారు.

ఫ్రెంచి ప్రభుత్వం [illegible] తెలుపుతున్నారు.

ప్రధాన సమస్యలపై శ్రీ మొరార్జీ మౌనం

లోక్‌సభలో బడ్జెట్ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 24

కొత్తపార్లమెంటు మొత్తం బడ్జెట్ ప్రతిపాదనలన్నింటినీ పరిశీలించే లోపున వచ్చే ఆర్థిక సంవత్సరంలో కొంతభాగానికి ఖర్చుల నిమిత్తం తియ్యాల్సిన ఆర్థిక బిల్లును లోక్ సభ నేడు ఆమోదించింది.

ఈమధ్య కాలంలో ఖర్చులు నిమిత్తం కేటాయించాలి అనే శీర్షిక విభాగాలను గురించి రూ. 199,14,60,900 తీసుకోవడాన్ని అనుమతించే అప్రోప్రియేషన్ బిల్లును కూడ ఆమోదించింది.

అంతకుముందు యీ బిల్లుపై చర్చకు ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి జవాబిస్తూ, సభలో కొందరు సభ్యులు సూచించినట్లు పన్నులు విధించకుండా కొంతకాలం ఆగాలన్న ప్రతిపాదనపై ఏమీ చెప్పకుండా వదలివేశారు పన్నుల విషయమై తాను మే చెప్పినదాని నుంచి ఆయన అర్థాలను లాగవచ్చునన్నారు.

తాను బడ్జెట్ ప్రసంగం చేసినప్పుడు దేశంలో ధరలను స్థిరీకరించామన్న ప్రకటనను మరోసారి ఉద్ఘాటించారు. ఈ ధరలను ఇదే విధంగా అట్టిపెట్టాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదన్నారు. "మన అభివృద్ధిని ప్రణాళికా బద్ధంగా సాగించాలంటే, ధరలను నిలకడగా వుండడం అవసరం" అన్నారు

ఒక్కొక్క బడ్జెట్‌లోను పరిపాలనకై జరిగే ఖర్చులను తగ్గిస్తూ వస్తున్నామనీ, ఈ విధంగా ప్రతి సంవత్సరం అనేక లక్షల రూపాయలు ఆదా చేస్తున్నామనీ చెప్పారు.

అవినీతి లేదట

పరిపాలనలో అవినీతి వున్నదన్న విమర్శను ఆర్థికమంత్రి నిరాకరించారు. బ్రిటిష్‌హయాంలోకంటే ప్రభుత్వంలో ఉన్నతోద్యోగుల సాయిలో ఇప్పుడే హెచ్చు నిజాయితీ వున్నదన్నారు. కేంద్రస్థాయిలో అవినీతి వున్నదని అంగీకరించి, దానిని నిర్మూలించడానికి తీవ్రంగా కృషి సలుపుతున్నామన్నారు.

ప్రసుతంవున్న స్థాయిలో నే ఆదాయపు పన్నును, సూపర్ టాక్సును అదే స్థాయిలో నిలబెట్టే యీ ఆర్థిక బిల్లును శ్రీ దేశాయి ప్రతిపాదించారు.

అంతకుముందు యీ బిల్లుపై జరిగిన చర్చలో ఎగుమతులను హెచ్చుచేసే విషయం, పరిపాలనా ఖర్చులను తగ్గించడం, పన్నులు వసూలుచేసే యంత్రాంగాన్ని పటిష్టంచేయడం, సోషలిజాన్ని స్థాపించేవిధంగా ఆర్థిక విధానాలను రూపొందించడం మున్నగువిషయాలపై కేంద్రీకరించాలని సభ్యులు కోరారు

ఈ చర్చలో శ్రీయుతులు కె. కె. బిర్లా (కమ్యూనిస్టు), విశాఖ రాజు కొరాట్పార్, జి. డి. సోమాని, ఎస్. ఆర్ ఎమ్. స్వామి, జగన్నాథ ఘాడియా, రఘునాథసింగ్ మున్నగు కాంగ్రెసు సభ్యులు పాల్గొన్నారు.

రూర్కెలా ఉక్కు మిల్లుపై జర్మన్ ప్రవీణుల వ్యాఖ్య

సంజాయిషీ ఇవ్వాలని భారత ప్రభుత్వం

న్యూఢిల్లీ, మార్చి 24

రూర్కెలాలో జర్మనీ సహకారంతో కట్టిన ఉక్కు మిలునుపూర్తిచేసి మంచి స్థితిలోనే అప్పగించామనీ, అది ప్రస్తుతం పనిచేయకపోతే ఆ తప్పు యాజమానులదే (భారత ప్రభుత్వాని) అనీ అమలు లోపాలను తనిఖీ చేయడానికి వచ్చిన జర్మన్ ప్రవీణుల బృందంలో ఒకరు అన్న మాటలను వివరించమని ఆ బృందం నాయకుణ్ణి భారత ప్రభుత్వం కోరింది.

రూర్కెలా మిల్లు చాలా అసంతృప్తికరంగా పని చేస్తూన్నందువల్లా, అది ఉత్పత్తి చేయవలసిన శక్తికి ఇంకా అందుకోలేనందువల్లా ఈ ప్రకటన చూసి భారత అధికారులు చాలా ఆశ్చర్యపడ్డారు.

ఈ మిల్లు కట్టినతర్వాత ఇంతవరకు రెండుసార్లు ఇది చాలా తీవ్రంగా దెబ్బతిన్నది. ఫలితంగా దీని ఉత్పత్తి బాగా దెబ్బతిన్నది.

అరుగుచు పరిశ్రమలు గల జర్మన్ ప్రవీణుల బృందం నేడిక్కడ ఇనుము, ఉక్కు శాఖ కార్యదర్శి శ్రీ ఎన్. ఎన్. వాంచూను కలుసుకున్నారు.

రూర్కెలా ఉక్కు మిలులో అనుకొన్న ఉత్పత్తి ఇంకా సాధించబడవలసి వుంది.

ఈ సందర్భంలో వెలువరించిన అధికారిక ప్రకటనలో ఇలా వుంది:

"సాంకేతికంగా ఇంతకీ క్లిష్టమైన పెద్ద పరిశ్రమలో బాలారిష్టాలు సహజమే. అయితే మిల్లును నడిపేవారు తగినంత అనుభవం సంపాదించినప్పుడు దాని ఉత్పత్తి, అర్థికం చాలా మెరుగుపడుతుందన్నారు

దని జర్మన్ ప్రవీణులు అన్నారు"

శ్రీ వాంచూ యీసమస్యను కలుసుకున్నప్పుడు తమ అభిప్రాయాలకు కొన్ని పత్రికలు తప్పు అర్థం కల్పించి ప్రకటించాయని అన్నారు బహుశా ఇందుకు కారణం అరం భించకోడంలో జరిగియుండవచ్చునన్నారు. ఇదంతా కూడ జర్మనీ సహకారం లభ్యమవుతుందన్నారు

అమ్మే పత్రికలకు ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్లు

లోక్‌సభ అంచనాల సంఘం సూచన

న్యూఢిల్లీ, మార్చి 24

అంగీకరింపబడిన వార్తా పత్రికలకు ప్రభుత్వ అడ్వర్టయిజ్‌మెంట్లనుపంపడం అనే దానిని ఆ పత్రికలు ఎన్నేసి ప్రతులు అమ్ముడు పోతున్నాయో అన్నదానితో జతపరచిచూడాలనిలోక్ సభ అంచనాల సంఘం సూచించింది.

రేడియో సమాచార మంత్రిత్వశాఖ పనిపై ఈ సంఘం తయారుచేసిన నివేదికను నేడు లోక్ సభకు సమర్పించారు.

ఢిల్లీలోని వార్తా పత్రికలరిజిస్ట్రారు వద్ద ఏయే పత్రికలు ఎన్నేసి ప్రతులు అమ్ముడు పోయేదీ కావలసినంత సమాచారం వున్నది గనుక ఆ విధంగా చేయడం కష్టమేమీ కాదని ఈ సంఘం అభిప్రాయ పడింది

అడ్వర్టయిజ్‌మెంటు అనే వాటిని ఆ యా పత్రికలు ఏ తరహా ఇదువరలలో వ్యాప్తి చేస్తూ తున్నాయన్న అంశంపై ఆధారపడి పంచవర్ష ప్రణాళికలు మూడవదశ ఆరంభమేనని, ఇప్పటికంటే హెచ్చుగా భారతీయ భాషా పత్రికలకు అడ్వర్టయిజ్ మెంట్లు ఇవ్వడానికి ఇంకాకాలం అవసరమున్నదనీ అంచనాల సంఘం తెలిపింది.

దేశంలో ఏ భాషా పత్రికలకంటే కూడా బెంగాలీ, తమిళభాషల పత్రికలే అడ్వర్టయిజ్ మెంట్ రేటులు హెచ్చుగా వసూలు చేస్తున్నాయనీ, కాబట్టి అడ్వర్టయిజ్ మెంటు రేటులకూ, ఆ పత్రికల అమ్మకానికీ ప్రత్యక్ష సంబంధం వుండాలనీ సూచించింది ప్రభుత్వం అడ్వర్టయిజ్ మెంట్లు ఇచ్చేటప్పుడు అడ్వర్టైజింగ్ - విజువల్ పబ్లిసిటీ డైరెక్టరేట్ వారు యీ విషయాన్ని దృష్టిలో వుంచుకోవాలని కోరింది.

కుటుంబ నియంత్రణంపై ఇంకా విస్తృత ప్రచారం జరగాలనీ ప్రాంతీయ భాషలలో మూసపద ప్రణాళికలు సాహిత్యతాన్ని హెచ్చుగా ప్రచారంలో తేవాలనీ, ప్రభుత్వ ధనంతో భారత సేవక సమాజం చేస్తున్న ప్రచారం ఎంత ఘోరంగా దరాయిపు చేయా నీ కూడ యీ సంఘం సిఫారసు చేసింది.

బ్రిటన్‌లో అణ్వాస్త్ర వ్యతిరేక ప్రదర్శనలు

1114 గురి అరెస్టు

లండన్, మార్చి 25

అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శకులను వెయ్యిమందికి పైగా నిన్న పోలీసులు అరెస్టు చేశారు.

ప్రదర్శకులకు మూడు రకాల పోలీసులు - మూడు వేలమంది - అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలను నిరోధించడానికి ముందుగా సంసిద్ధమై ఉన్నారు.

పార్లమెంటు భవనానికి ముందు పార్లమెంటు స్క్వేర్‌లో ప్రదర్శకులు అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలు జరిపి, రాత్రి పోలీసులు బంద్ చేయాలని తెలపెట్టారు.

పార్లమెంటు స్క్వేర్‌లో కి లేసే అయిదుగురోడ వెన ప్రదర్శకులు చేరాయింగాను. ప్రతిచోటా పోలీసులు పోలీసు కమిషనర్ ఆజ్ఞలను ధిక్కరించి, చొరబడవలసిందిగా కోరారు. కాని వారు నిరాకరించినందున వారు అరెస్టు చేసి పోలీసు వ్యానులలో ఎక్కించారు ఈ అరెస్టుల తతంగం రెండుగంటలు పట్టింది

వీరిని శిక్షించేందుకు రెండు మేజిస్ట్రేట్ కోర్టులను నెలకొల్పారు అందులో 10మందిని ఒక్కోసారి విచారించి గంటకు 160 మంది చొప్పున విచారణ తతంగం ముగించారు. ఒక్కొక్కరికి ఒక పౌండు చొప్పున, లేదా రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

మొత్తం ఆ రోజున 1,114 మందిలో 1,024 మందిపై కేసులు పెట్టారనీ; వీరిలో కోర్టువేళ ముగిసేసరికి 522 గురికి శిక్ష విధించబడిందనీ పోలీసులన్నారు

"గ్లోబల్ రాకెట్లవల్ల అమెరికాకు మూడు దిక్కులరక్షణఉండదు"

సోవియట్ సేనాని వెల్లడి

మాస్కో, మార్చి 25

రష్యా కొత్త "గ్లోబల్ రాకెట్"ను అమెరికాపై ప్రయోగించితే, దానికి దక్షిణ, తూర్పు, పశ్చిమ దిశలలో ఎక్కడా రక్షణ అంటూ ఉండదని సోవియట్ మేజర్ జనరల్ పెట్రోవస్కీ చెప్పినట్లు నిన్న టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

ప్రొఫెసర్ జార్జ్ పెట్రోవస్కీ "ఒగొనాక్" అనే పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ, "ఈరాకెట్లు తుపాకి తప్పకుండా అనుకొన్న స్థలంలో ప్రేలగలవు ఎంతో బలువైన అత్యంతశక్తివంతమైన అణ్వాయుధాలను మోసుకు వెళ్ళగలవు"

బెనిడిక్టోవ్‌కు గౌరవ బిరుదు ప్రదానం

మాస్కో, మార్చి 25

భారతదేశంలోని సోవియట్ రాయబారి ఇవాన్ బెనిడిక్టోవ్‌కు 'శ్రమికి అరుణతారా' బిరుదాన్ని యిచ్చినట్లు, నిన్న టాస్ వార్తాసంస్థ ప్రకటించింది

బెనిడిక్టోవ్ సుదీర్ఘ కాలంలో ఆయన దౌత్యరాయబారి ఉద్యోగ ధర్మంలో దేశానికి చేసిన సేవకుగాను ఈ బిరుదును సుప్రీమ్ సోవియట్ యిచ్చింది 1959 నుండి భారతదేశంలో బెనిడిక్టోవ్ రాయబారిగా ఉంటున్నారు చాలాకాలం ఆయన రష్యన్ ఫెడరేషన్ వ్యవసాయ శాఖామంత్రిగాను, సోవియట్ యూనియన్ వ్యవసాయ శాఖ మంత్రిగాను వున్నారు

ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో నదీజలాల సమస్య పరిష్కారం

అయితే అందువల్ల మనం ఏమీ నష్టపడక్కరలేదని శ్రీ సంజీవరెడ్డి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 25

నదీజలాల వివాదాన్ని "యిచ్చి పుచ్చుకునే ధోరణి"లో సామరస్యంగా పరిష్కరించవచ్చునని, దీనికి ప్రస్తుతం తనవద్ద వేరే పరిష్కారమార్గం ఏదీ లేదని ముఖ్యమంత్రి సంజీవరెడ్డి నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో అన్నారు

"అయితే యిలా ఇచ్చి పుచ్చుకోవడంలో మనం ఏమీ పోగొట్టుకోవలసిన అవసరం ఉండదని నా అభిప్రాయం పోనంపాడు, శ్రీశైలం ఈ రెండూ తెప్పకి నిర్మించాల్సిందే" అన్నారు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ దశ గురించి మాట్లాడుతూ "తమలు ఈ ప్రాజెక్టుకు రెండవదశ అంటూ లేనే లేదు . అంతాలిపి ఒకటే. పరిపాలనా నిర్వహణ నిమిత్తం రెండు దశలుగా విభజించాము ఏమైనప్పటికి మరోక దశలో ప్రాజెక్టు పనిపూర్తి అవుతుంది" అన్నారు

"నాగార్జునసాగర్ యూనివర్సిటీని నెలకొల్పడానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతాలలో కావలసినన్ని భవనాలున్నాయి. అక్కడ ప్రాజెక్టు మూడవ ప్రణాళికాంతానికి పూర్తి అవుతుంది" అన్నారు.

మద్రాసుకు ఆంధ్ర నదీజలాలు

"మద్రాసుకుకూడా ఆంధ్ర నదీజలాల్లో కొంతభాగం యివ్వాలన్న కోరిక ఏవిధంగా సాధ్యమో నాకు తెలియదు అసలు ఇక్కడ అదనపు జలాలంటూ లేనేలేవు. ఒకవేళ అదనపు జలాలు ఉంటే మహారాష్ట్రానికి యిచ్చి ఉండేవాళ్ళం ఈ గొడవంతా వచ్చి ఉండేదేకాదు"అన్నారు.

ఆంధ్రమంత్రివర్గంలో 11 వ సానం

ఓపికతో ఇంకా వేచిఉండ దలచినట్లు శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాద్, మార్చి 25

"మీ మంత్రివర్గంలో 11వ సభ్యుడు ఎప్పుడు ప్రమాణస్వీకారం చేస్తారు? అని నేడు పత్రికావిలేకరులు ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డిని అడిగారు. "తలుపులు ఇంకా తెరిచే ఉంచాము. ఓపికగా వేచి ఉండదలచాము" అని శ్రీ సంజీవరెడ్డి ఈప్రశ్నకు జవాబు యిచ్చారు.

ఒక విలేకరి : ఒక కులానికి ఈ కేటాయింపు పద్ధతి ఏమిటి?

శ్రీసంజీవరెడ్డి: ఇది ఒక కులానికే కేటాయించడంకాదు. మంత్రి వర్గాలన్నింటిలోను ఒక స్థానం హరిజనులకు కేటాయించడం మామూలుగా జరుగుతున్నది. హరిజనులలో శ్రీ పంతీయ్య ఒక ప్రముఖుడు మాజీ ముఖ్యమంత్రి కూడా

ప్రశ్న : సహకారమంత్రిత్వ శాఖను ఎవరికైనా ఇంకా నిర్ణయించారా?

సమాధానం : ఇప్పుడు ఆ ఆలోచనలేదు ఇప్పుడు కొత్తవారు, యువకులు ఉంటే సహకార మంత్రులుగా తీసుకోవడానికి అవకాశం ఉండవచ్చు నా మంత్రివర్గం అంతా చిన్నదీ కాదు అంత పెద్దదీ కాదు." (యిని)

శ్రీ నాగిరెడ్డి ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

ప్రచరింపజేయలేదా? ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా భూస్వామ్యశక్తులు పనిచేసిన మాటనిజం కాదా? మన ప్రజాస్వామ్యం మనకిగి వెలుగొందాలంటే మేమూ, మీరూకలిసి పనిచేసి ఈ భూస్వామ్య శక్తులను తరిమివేయవలసి ఉన్నది.

కరువు రాక్షసిపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

కరువు ఉన్నదన్న ప్రస్తావనే గవర్నరు తన ప్రసంగంలో ఉపన్యసించలేదు కరువు వున్నదని అంగీకరించడానికి ప్రభుత్వంధి గుపడుతున్నది. అది "తిండిగింజల కొరత"వల్ల ఏర్పడిన సితి అని ప్రభుత్వం అంటున్నది కరువున్నదని అంగీకరిస్తే అన్నదున్న ప్రజలను పోషించే బాధ్యత ప్రభుత్వం తీసుకొనవలసి ఉంటుంది. ఈ బాధ్యతనుండి ప్రభుత్వం తప్పించుకోవాలని జూస్తున్నది.

అదు 27 లక్షలు ప్రభుత్వం ఖర్చు పెట్టిందని నిన్నగవర్నరు అన్నారు కరువు పరిస్థితిని అదుపులో పెట్టడానికి ఆ మొత్తం సరిపోతుందా? వేలాది ప్రజలు కరువుకల్లబారి పోతేజీవనాలకు వచ్చి వెళ్ళారు మా తండ్రుల కాలంలో ధాత కరువు'లోకూడా ఇదిసంభవించలేదు.

కరువుసమయాలు ప్రభుత్వం కల్పిస్తున్నదిగాని ఎంతమందికి అంటే, కొన్ని వందలమందికి మాత్రమే. వేలాదిప్రజలు తిండిలేక అల్లాడిపోతున్నారు. కాల్వల పని ప్రారంభించారు. కాని అదికూడ అక్కడ కొంత, ఇక్కడ కొంత పని చేస్తున్నారు మొదటినుండి సరియైనరీతిలో కాల్వలుత్రవ్వేటట్లయితే, వేలాదిమందికి పని కల్పించవచ్చును. ధాన్యం దొడిపోలు ప్రతి పెద్ద గ్రామంలోను ఏర్పాటుచేయవలసివుంది. అంతేకాని, ఒక్కొక్క ఫ్యాక్టరీ రెండు చొప్పున ఏర్పాటుచేసే చోలవు కార్మికులు పని చేసేచోట కనీస అవసరాలైన నీరు, నిలువనుండేందుకు ఇంత నీడ కలుగజేయాలి.

అనంతపురం జిల్లాను కరువు ప్రాంతముగా ప్రకటించి క్షామ నివారణ చట్టం అమలుజరపాలి.

'మాటల్లోమిన్న చేతల్లోనున్న'

పారిశ్రామిక సమస్యను ప్రస్తావించి శ్రీ నాగిరెడ్డిగారిలా అన్నారు:

"రామన్న ప్రభుత్వానికి స్పష్టమైన పారిశ్రామిక విధానం లేదు. కేవలం పాడుమాటలంటూ గుడివాడు గడిపి సాగించిన దంగా ఉంది మన పరిస్థితి. ఎనుగుల పరిశ్రమను ప్రైవేటు పెట్టుబడిదారుల కెంగు కంటట్టినట్లో తెలియదు అందువల్లనే మనం పారిశ్రామికీకరణలో దేశం మొత్తంమీద పధ్నాలుగో వానంగానో, పదిహేనో వానంగానో ఉండిపోయాము. న్యూస్ ప్రింట్ పరిశ్రమను గురించిగూడ మన ప్రభుత్వంవారు ఏమో చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాటలు చెప్పడంలోఇతర రాష్ట్రాలకన్నా మిన్నగా ఆచరణలో సున్న.

పారిశ్రామికీకరణలో ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకై శాసనసభ్యులు, లెజిస్లేచరుతోకూడిన కమిటీని ఏర్పాటు చేయాలని నేను సూచిస్తున్నాను

విద్యుచ్ఛక్తి

విద్యుచ్ఛక్తి సమృద్ధి పరచుకోవడంకై ఇతర రాష్ట్రాలు పథకాలు వేసుకొంటున్నాయి నెవేలివిద్ద థర్మల్ స్టేషన్ స్థాపించాలని ఆలోచిస్తున్నారు మరోచోట అణుశక్తి కేంద్రాన్ని స్థాపించాలని ఆలోచిస్తున్నారు. అయినప్పటికీ మన రాష్ట్రంలో మాత్రం పథకాలేమీ లేవు మొదటి పంచవర్ష ప్రణాళికాంతంలో విద్యుచ్ఛక్తి సామర్థ్యం ఇతరరాష్ట్రాలతో పోలుస్తుకున్నప్పుడు మనకున్న స్థానం నుండి ఇప్పుడు కిందికి దిగాము జలవిద్యుత్ కేంద్రాలు ఆధారణలోకివచ్చేలోగా మనకు థర్మల్ స్టేషన్లు కావాలని గట్టిగా కోరాలి.

అనేక రంగాల్లో, వ్యవసాయంలో సహా మనం వెనుకబడిపోతున్నాము వెంటనే అభివృద్ధిని తగిన చర్యలు తీసుకోకపోతే మూడో ప్రణాళికంతానికల్లా మన రాష్ట్రమింకా వెనుకపడిపోతుందని నా భయం.

గవర్నరు ప్రసంగం ప్రజలను నిరుత్సాహపరిచేదిగా ఉన్నది; రాష్ట్రంలో నేడున్న ఆర్థిక పరిస్థితినిఆయనవర్ణించగా వివరించలేదు గతంలో ప్రభుత్వం చేసిందేమిటో, ఇకముందు చేయబోతున్నదేమిటో వివరించలేదు.

రామన్న మూడో ప్రణాళిక ప్రజల సుత్సాహ పరచలేదు అంగులో ఊహించిన అభివృద్ధి కాటు సరిపోయేదికాదు. ఆ ప్రకారం జరిగితే ప్రజల ఆర్థిక స్థితి చెప్పుకోదగినంతగా బాగుపడదు.

అందువల్ల ఇప్పటి పరిస్థితిని ప్రభుత్వం గుర్తించాలి ధైర్యంతో సమర్థమైన ప్రణాళికను ప్రభుత్వం రూపొందించాలి ఏవైనా ఇబ్బందులుంటే ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాలి అప్పుడు ప్రభుత్వానికి సహకారం వస్తుంది"

అణ్వాయుధ విసర్జనకు బ్రిటిష్ ప్రజల ఆకాంక్ష

లండన్, మార్చి 25

బ్రిటన్ అణ్వాయుధాలను విసర్జించాలని, ప్రతి ఆయుధం గురించి లోనూ ఒక్కదాన్ని కోరుతున్నానని, విరాసపంస్థ ప్రకటించిన దర్యాప్తు నివేదికనుబట్టి తెలుస్తుంది. బ్రిటన్‌లో అన్ని తరగతులవారిని, అన్ని వయస్సులవారిని, ఒక ప్రశ్న వేసి ద్వారా వివరించి ఈ నివేదిక తయారు చేశారు. మొత్తం 5 లక్షలమందికి ప్రశ్నావళిని పంపారు.

నిరాయుధీకరణకోసం సంప్రతింపులు జరుగుతున్నా పాల్గొనాలని ప్రతి 26 గురో 22 గురు అనుకూలంగా సమాధానం పంపారు.

భారత పార్లమెంటు ఆహ్వానంపై 8 మంది యుగోస్లావియా పార్లమెంటరీ ప్రతినిధివర్గం మార్చి 26- ఏప్రిల్ 8 తేదీలలో ఇండియాలో పర్యటిస్తుంది.

లంచగొండులను కఠినంగా శిక్షిస్తారా?

శ్రీ సంజీవరెడ్డికి శాసనమండలిలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ గురవారెడ్డి ప్రశ్న

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 25

"లంచగొండితనాన్ని, అవినీతిని ఆశ్రితపక్షపాతాన్ని నిర్మూలిస్తామని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పడం సంతోషకరమే. ఈ విధంగా నిర్మూలించాలంటే ఈ బాపతు జనాన్ని కఠినంగా శిక్షించాలి. ముఖ్యమంత్రి ఇందుకు సంసిద్ధమవుతారా?" అని కమ్యూనిస్టు - ఇండిపెండెంటు ప్రజాతంత్ర పక్ష సభ్యుడు శ్రీ ఎ గురవారెడ్డి మొన్న శాసనమండలిలో ప్రశ్నించారు.

గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చ సందర్భంలో శ్రీ గురవారెడ్డి మాట్లాడుతూ ఇంకా ఇలా అన్నారు:

"ఆహారధాన్యాల ధరలు 14 శాతం నుండి 20 శాతంవరకు పెరిగాయి పేద ఆదాయాలు కలవారికి యిది చాలా బాధాకరంగా వుంది. నిత్యావసరవస్తువులకు ఇంతకంటే యింకా యెక్కువ ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి.

లంచగొండితనం ఒక యాదృచ్ఛిక సమస్య అయిపోయింది కాని దినిని నిర్మూలించడానికి అవినీతి నిర్మూలన ప్రత్యేకశాఖ ఏమి ఆశించింది తెలియదు పరిపాలనను నిష్కల్మషంగా సమర్థవంతంగా ఉంచుతానని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు. కంటోన్మెంటు అయితే లంచగొండులను కఠినంగా శిక్షించడానికి ముఖ్యమంత్రి సిద్ధమవుతారా అన్న సమస్య ఆచరణలోబట్టే ముఖ్యమంత్రి యిచ్చిన హామీ నిజాయితీ ఆధారపడి ఉంటుంది. లంచగొండులను కఠినంగా శిక్షించినప్పుడే అది తేలుతుంది ముఖ్యమంత్రి దృష్టికి నేను కొన్ని ఇటువంటి దృష్టాంతాలను తీసుకొస్తున్నాను.

మెదక్ జిల్లా పంచాయతీ సమితి అధ్యక్షునిపై కొన్ని ఆరోపణలు వచ్చాయి ఈ ఆరోపణలు నిజమని విచారణ ద్వారా తేలింది. ఈ శాఖకు బాధ్యుడైన ఉద్యోగి చర్య తీసుకోవాలనికూడా సిఫారసు చేశాడు కాని ఈ మధ్యన పాత్రాతు మంత్రిగారి అల్లుడు. అంగుచేత ఈ కేసుపై చర్య అంటూ తీసుకోవడం జరుగుతుందా? అన్న విషయం అందరికీ అనుమానంగా ఉంది

మెదక్ జిల్లా ఖాజీపేట గ్రామంలో ఒక పెద్ద మనిషి ప్రభుత్వానికి రు 50 వేలు ఇవ్వవలసి వాలు సంవత్సరాల క్రితం అతనిని అసలు స్వాధీనపరచుకోవాలని ఉత్తర్వు జారీచేశారు. నాలు సంవత్సరాలు గడచినా యినా ఇంతవరకు ఎట్టి చర్య తీసుకోలేదు దీనికి కారణం ఈ పెద్ద మనిషి ఎన్నికల సమయాల్లో కాంగ్రెసు తరపున పెద్దగా ప్రచారం చేసే వాడవటమేనా?

మిర్యాలగూడెం గ్రామంలో ప్రభుత్వ ఋణంతో ఒక చెరువును కేలు మూపాయలకు మరమ్మతు చేయించారు సమతులు అయిన తరువాత ఆ చెరువు తనదని ఈ పెద్దమనిషి అంటున్నాడు రైతులకు, ఈ పెద్దమనిషికి ఒక తగాదా ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చేసుంటో చూడాలి

నిడదవోలు తాలూకా నలగుమారు గ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి వెయ్యి రూపాయలు లంచం అడిగారు వెయ్యి రూపాయలు యిచ్చినమీదట విద్యుచ్ఛక్తి యిచ్చారు

ఈ లంచం విషయాన్ని సూపరింటెండింగ్ ఇంజనీరుకు, డివిజనల్ ఇంజనీరుల దృష్టికి తెచ్చినప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు ఈ పెద్ద ఉద్యోగులకు కూడా ఈ లంచంలో వాటా ఉన్నదే మోనన్న అనుమానం ఇదివరలన కలగకపోదు.

నిడదవోలు తాలూకాలో దాదాపు 40 గ్రామాలకు ఎన్నికలముందు విద్యుచ్ఛక్తి యిస్తామని వాగ్దానం చేశారు. ఒక వేపు ఉన్న విద్యుచ్ఛక్తి సరఫరాను తొలగిస్తున్నారు మరో వేపున 40 గ్రామాలకు విద్యుచ్ఛక్తి యిస్తామని ఏవిధంగా వాగ్దానాలు చేస్తున్నారు? దీన్ని ఏమనిపిలవాలి?

శ్రీ ఎమ్. వి. కృష్ణారెడ్డి: రోడు వేస్తున్నారు కాగా, అది కొట్టుకొని పోతున్నాయి. డబ్బు ఖర్చుపెట్టడం పనకు మాత్రమే గవర్నరు సంస్థ శ్రీ కొండేటుకు వున్నారు. అది ఏవిధంగా ఖర్చుపెట్టారన్నది ముఖ్యంగా మాదాలి

శ్రీమతి డోణ్ణారాజు లక్ష్మీబాయమ్మ : భీమవరంలో లేడీడాక్టరు కావాలని చాలా కాలంగా కోరుతున్నాము కాని యింతవరకు ఎట్టి చర్య తీసుకోలేదు.

కాంగ్రెస్‌లోచేరాలని కొందరు స్వతంత్ర సభ్యుల యత్నం

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 25

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు ఎన్నికైన ఇండిపెండెంటు సభ్యులు కొందరు కాంగ్రెసులో చేరాలని కోరుకుంటున్నారని ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి ఇక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

మరికొంతకాలం ఆలాంటివారంతా ఇండిపెండెంటుగానే వుండవలసి వస్తుందని తాను సలహా ఇచ్చానని అన్నారు ఆ సభ్యులు పరిశీలించే ఆతురత ఇప్పుడు ఏమీలేదనీ, "వీరు ఎలా పనిచేస్తారో చూద్దాం మాదాం" అనీ శ్రీ సంజీవరెడ్డి చెప్పారు

ఈ సారి శాసనసభలో ప్రతిపక్షం బలంపెరగివచ్చినా, వీరందరినీ కాంగ్రెసులో నెరుకుంటే ఆ పార్టీకి ఇంకా బలం చేకూరుతుందనీ అనీ అడుగగా "ఇప్పుడున్న ప్రతిపక్షం గౌరవనీయమైన సంఖ్యలో మాత్రమే వున్నదనీ, అంతేగాని ప్రభుత్వానికి ఆందోళన కలిగించే దేమీ లేదనీ" సమాధానమిచ్చారు

ముగ్గురు బాలురు, ఇద్దరు బాలికలు గల జపాన్ సుబ్బారావు సంఘం ప్రధాని నెహ్రూను కలుసుకున్నది.

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామంగా కూర్చొని వుండేప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా హోమియోపతి చదువుకొని, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజద్వారా డిప్లొమా పొందండి ప్రాస్పెక్టస్ ఉచితము

విదేశములకు వెంటనే వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE (A P) JULLUNDUR CITY

అంధ్ర యూనివర్సిటి నోటిఫికేషన్

ఈ యూనివర్సిటీకి చెందిన ప్రీ యూనివర్సిటీ పరీక్ష ది 2-4-1962 నుండి ఉదయం గం 8-0 లకు బదులుగా మధ్యాహ్నం గం. 2-0 లకు ప్రతిరోజు ప్రారంభించబడునని తెలియచేయుచున్నాము. ప్రతిరోజు జరుగు పరీక్షలలో టైముతప్పు తేదీలలో గాని, రోజులో గాని మార్పు లేదు.

(కె ఆర్)

కె. వి. గోపాలస్వామి, రిజిస్ట్రార్.
యూనివర్సిటీ ఆఫీసు, వా లేయ.
ది 20-3-62.

నోటిఫికేషన్

ఈ నిరుద్యోగ నుదువారించి ఉద్యోగములకు అర్హులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఓవర్సీస్సు, డాపుమన్, బ్రేస్సు, బ్లూ ప్రింటు ఆపరేటర్లు, అలెండర్లు.

దరఖాస్తుదారు ఒక్కొక్క ఉద్యోగము కు రు. 10/- ప్రవేశ రుసుము, ప్రభుత్వ కోశాగారంలోనికి, స్వంతి దస్తూరీలో యీక్రింది పురపాలిక నివేదికలో దరఖాస్తులు 25-4 62 తేదీలోగా సూపరింటెండింగు ఇంజనీరు, నాగార్జునసాగర్ కాలువలు-గుంటూరుకు చేరునట్లు పంపగలరు.

పేరు, వయస్సు అర్హతలు, కులము, లోగడ అనుభవము

ఈ సందర్భములో పూరి వివరములకు ఆంధ్ర ప్రదేశ్ గెజెట్టుగాని, Indian Express లోను, Deccan Chronicle పత్రికలలో ప్రకటించిన నోటిఫికేషన్ నుగాని చదువవలసి ఉంది.

(సం) వి. సుబ్బారాయుడు,
సూపరింటెండింగు ఇంజనీరు,
నాగార్జునసాగర్ కాలువలు,
గుంటూరు-4.

'నవ్యసాహిత్యానికి రూపు దిద్దిన మహాప్రతిభాశాలి'

కాకినాడ గురజాడ శతజయంతి సభలో శ్రీ కందుకూరి రామభద్రరావుగారి ప్రసంగం

కాకినాడ, మార్చి 23

"నవ ప్రభాతారుణ కిరణాలు తొలిసారిగా పర్వతశిఖరాలపై ప్రసరిస్తాయి. ఆ తరువాత లోయల్లోకి, మైదానాల్లోకి కిరణ ప్రసారం సాగుతుంది. ఒక్కొక్క యుగంలో అయిదు పురుషుని దివ్యజీవితాలు, వారి మేధస్సులలో మెరిసి, సామాన్య జనానికి ఆ తరువాత అందుతాయి. ఆంధ్ర సాహిత్యమూ, ఆంధ్రజాతీ, నిద్రాణమై నిస్తబ్దతితో వున్నప్పుడు నవ్యసాహితీ తేజోకిరణాలు, గురజాడ మేధా సంపత్తిగా ప్రసరించాయి. అందువల్లనే గురజాడ కన్యాశుల్కం మహాకావ్య